



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 21, మే, 2025




# వాహనదారుడా.. జర జాగ్రత్త..

- ఆదమరిస్తే అంతే..
- ప్రజల ప్రాణాలతో చెలగాటమా..
- ప్రమాదాలు జరుగుతున్న చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి అధికారులు
- కాంట్రాక్టర్ పై చర్యలు ఉండవా..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి ప్రయాణించాలంటే వాహనదారులు జర జాగ్రత్తగా ప్రయాణించక తప్పదు,ఆదమరిస్తే ప్రమాదానికి గురికావాల్సిందే. ఈ రోడ్డు గుండా ప్రతిరోజు వందల వాహనాలు ప్రయాణం సాగిస్తుంటాయి. ప్రయాణిస్తున్న వాహనదారులకు వరస ప్రమాదాలకు గురికావడంతో వాహనదారులు భయాందోళనలకు గురవుతున్నారు.నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు కొంతమంది అధికారుల విధి నిర్వహణ లోపం వల్ల ఆయన ఆశయం కుంటుపడుతుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. మండల కేంద్రం నుండి మర్రిగూడెం, అబ్బుగూడెం, సీతయిగూడెం నుంచి జిల్లా కేంద్రానికి రోడ్డు మరమతులకు నోచుకోక మండల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే అన్నపురెడ్డిపల్లి నుండి సీతాయి గూడెం వరకు రెండు విడతలగా సుమారు యాభై లక్షల వ్యయంతో రోడ్డు మరమతులు



చేపట్టారు. రోడ్డు మరమ్మతులు చేపట్టిన నాటినుండి వాహనదారులు గతంలో కంటే ఎక్కువ ఇబ్బందులు పడ్డారు . కాంట్రాక్టర్ ఆలస్యంగా పనులు చేయటం, ఏదో రకంగా కాంట్రాక్టర్ రోడ్డు మరమతులు చేయించి మామా అనిపించడంతో వాహనదారులు సంతోషపడ్డారు.

2లో




## దేశ సంపదను సంపన్న వర్గాలకు పంచుతున్న మోడీ

7లో

- పెరుగుతున్న ఆర్థిక అసమానతలు
- కార్మికుల పట్ల' కక్ష సాధింపు వైఖరి
- అఖిలపక్ష రైతు కార్మిక సంఘాల ర్యాలీ




# కార్యదర్శులపై పంచాయతీ భారం!

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ : రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం నుంచి నిధులు రాకపోవడంతో గ్రామ పంచాయతీల పాలన అస్తవ్యస్తమైనది. రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం నుంచి పల్లెలకు రావాల్సిన నిధులు ఆగిపోయాయి. నిరుడు జనవరి నుంచి ఇదే పరిస్థితి. ఇటు రెండున్నరేండ్లుగా రాష్ట్రం నుంచి స్టేట్ ఫైనాన్స్ నిధులు కూడా రావడం లేదు. మరోవైపు ఆస్తిపన్నులు వసూలు కావట్లేదు. దీంతో పంచాయతీల నిర్వహణ భారం కార్యదర్శులపై పడింది. నిధుల్లేక పల్లెల్లో అభివృద్ధి పనులు చేసే పరిస్థితి లేదు. పారిశుధ్య పనులు, తాగునీటి సరఫరా, ట్రాక్టర్ మెయింటనెన్స్, డీజిల్, ట్యాంకుల క్లోరినేషన్, బ్లీచింగ్, మోటార్ల రిపేర్ లాంటి పనులకు సెక్రటరీలు తమ జేబుల్లోంచి చేయాల్సి వస్తున్నది. 2వ పేజీలో...

- ఒక్కో సెక్రటరీపై రూ.3 లక్షల నుంచి 5 లక్షల దాకా అప్పు
- ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం నుంచి ఆగిన నిధులు.
- ముఖం చాటేస్తున్న స్పెషల్ ఆఫీసర్లు.
- రెండున్నరేండ్లుగా స్టేట్ ఫైనాన్స్ నిధులూ వస్తలేవు
- మెయింటెనెన్స్ పనుల కోసం సొంతంగా ఖర్చుపెడుతున్న కార్యదర్శులు
- ఒక్కో సెక్రటరీపై రూ.2 లక్షల నుంచి 5 లక్షల దాకా అప్పు.

# సీతారామపురం గ్రామంలో విషాదం



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) - సమ్మక్క సారాలమ్మ ప్రమాదం ఆపలేరా అమ్మ.... వన దేవతలు మీరు ఆదివాసులమైన మేం చేసిన పాపమేంటి... మీకు మొక్కులు చెల్లించుకోవడం నేరమాయేనా..! అని దేవతలను ప్రశ్నిస్తూ రోదిస్తోన్న తీరు చూపరులను కంట తడి పెట్టించింది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంతో తాడ్వాయి రహదారి ఎరుపెక్కి రక్తం ఏరులై పారింది. ఈ క్రమంలో ఇద్దరు మృతిచెందగా, 17మంది క్షతగాత్రులు మారి విగత జీవుల్లా చెల్లా చెదురై పడి ఉన్న దృశ్యం ఆ ప్రాంత వాసులను ఏడ్పించేసింది. వారి బంధువులు పేగు బంధాన్ని, తోబుట్టువును, ఇంటి పెద్ద దిక్కుని ఎవరిని వదిలిపెట్టకుండా మృత్యు వెంటాడిందని రోదించసాగారు.

2వ పేజీలో...

- సమ్మక్క సారాలమ్మ ప్రమాదం ఆపలేరమ్మ....
- దేవతలారా ..మేం చేసిన పాపమేంటి...
- మొక్కులు చెల్లించుకోవడం నేరమాయేనా..!
- ఘోర రోడ్డు ప్రమాదం... ఎరుపెక్కిన రహదారి
- విగత జీవుల్లా చెల్లా చెదురు
- ఇద్దరు మృతులు... 17మంది క్షతగాత్రులు

సూర్య www.suryaa.com

బుధవారం 21, మే, 2025

# వాహనదారుడా.. జర జాగ్రత్త..

మొదటి పేజీ తరువాయి

కానీ ఆ సంతోషం ఎన్నో రోజులు లేదు. వాహనదారులు ఆ రోడ్డు ద్వారా ప్రయాణిస్తుంటే వరుస ప్రమాదాలకు గురి కావడం గమనార్హం.

**ప్రజల ప్రాణాలతో చెలగాటమా ??**

మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామ శివారులో రోడ్డు మరమ్మతులలో సదర కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేపట్టారు. రోడ్డుకి ఇరువైపులా వర్షపు నీరు ప్రయాణించేందుకు సిమెంటు పైపులు వేసే క్రమంలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని, దాని ద్వారా పైపులు కుంగిపోవటంతో వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు. ఒకే వారంలో మూడు ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ముగ్గురు మహిళలు ప్రమాదాల బారిన పడ్డారు. సదరు కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాదాలు పాటించకుండా మరమ్మతులు చేయించడం, పనులను సంబంధిత శాఖ అధికారులు పరివేక్షించకపోవడం వలన వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. వాహనదారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సదర కాంట్రాక్టర్, సంబంధిత శాఖ అధికారులపై చర్యలు ఉండవా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**చోద్యం చూస్తున్న అధికారులు :**

అబ్బగూడెం గ్రామ శివారులో వరుసగా ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతుంటే ఆర్ అండ్ బి అధికారులు చోద్యం చూస్తున్నారని, గత వారంలో రెండు ప్రమాదాలు జరిగాయి. మంగళవారం దమ్మపేట(ముష్టిబండ) నుండి కొత్తగూడెం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న రాచూరి శ్రీనివాసరావు, నాగలక్ష్మి దంపతులు ప్రయాణిస్తున్న క్రమంలో వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురి అవ్వటంతో నాగలక్ష్మికి తీవ్ర గాయాలపాలయ్యారు. వారిని 108 వాహనంలో చంద్రుగొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతులు చేయించాలని, నాసిరకంగా నిర్మాణం చేపట్టిన సదర కాంట్రాక్టర్ , విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఆర్ అండ్ బి అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా బిజెపి నాయకులు జటంగి కృష్ణ, మండల అధ్యక్షులు జుబ్బూరు రమేష్ డిమాండ్ చేశారు.

# కార్యదర్శులపై పంచాయతీ భారం!

మొదటి పేజీ తరువాయి

రెండేండ్లుగా ఇదే పరిస్థితి ఉండడంతో ఒక్కొక్కరు రూ.3 లక్షల నుంచి 5 లక్షల వరకు మెయింటనెన్స్, డీజిల్, ట్యాంకుల క్లోరినేషన్, బ్లీచింగ్, మోటార్ల రిపేర్ లాంటి పనులకు సెక్రటరీలు తమ జేబుల్లోంచి ఖర్చు చేయాల్సి వస్తున్నది. రెండేండ్లుగా ఇదే పరిస్థితి ఉండడంతో ఒక్కొక్కరు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల దాకా అప్పులు చేశామని కార్యదర్శులు వాపోతున్నారు. అప్పులు తెచ్చి పనులు చేస్తున్నా కొందరు ఉన్నతాధికారులు ఫీల్డ్ విజిట్ పేరుతో ఎక్కడో ఓ లోపం పట్టుకొని తమపై చర్యలు తీసుకుంటు న్నారని, ఇది ఎంత వరకు సమంజసమని సెక్రటరీలు ప్రశ్నిస్తున్నా రు. పాలకవర్గాల గడువు ముగిసింది. ఏడాది దాటినా ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్ర ఆర్థిక సంఘం నుంచి నిధులు ఆగిపోయాయి. అలాగే, కేంద్ర ప్రభుత్వం నుంచి మొత్తం రూ.1,514 కోట్లు పెండింగ్ లో ఉన్నాయి. పాలకవర్గాలు కొలువుదీరితే తప్ప ఈ నిధులు వచ్చే పరిస్థితి లేదు. రెండున్నరేండ్లుగా దాదాపు రూ.5 వేల కోట్ల స్టేట్ ఫైనాన్స్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదు. గత బీఆర్ఎస్ హయాం నుంచే ఈ పరిస్థితి ఉంది. అప్పటి సర్పంచులు అప్పు చేసి పల్లెల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టగా, దానికి సంబంధించిన బిల్లులు నేటికీ చెల్లించకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. 17నెలలనుంచే ఈ పరిస్థితి ఉంది. అప్పటి సర్పంచులు అప్పు చేసి పల్లెల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టగా, దానికి సంబంధించిన బిల్లులు నేటికీ చెల్లించకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. 17 నెలల కింద కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పంచాయతీలు గాడిన పడ్డాయని అందరూ భావించారు. గతంలో కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులైనా వచ్చేవి. కానీ, ఎన్నికలు జరగకపోవడంతో ఆ నిధులు కూడా రాకపోవడంతో పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడినట్లు అయింది. నిర్వహణ భారమంతా కార్యదర్శులదే. సర్పంచుల పదవీకాలం ముగియడంతో పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలన నడుస్తున్నది. నిధుల లేమితో వారు గ్రామాలకు రావడానికి మొఖం చాటేస్తున్నారు. నెలా నెల డి జిలకు రూ.10 వెల నుంచి20 వేలకు పైగా ఖర్చుచేయాల్సి వస్తోంది. చాలా గ్రామాలకు మిషన్ భగీరథ నీళ్లు అందడం లేదు. దీంతో లోకల్గా బోర్లు, మోటార్లు, పైపుల రిపేర్లు చేయించక తప్పట్లేదు. రహదారులపై మొరం పోయించడం, గుంతలు పూడ్చడం, మొక్కలకు నీళ్లు పట్టడం, స్ట్రీట్ లైట్ల నిర్వహణ లాంటి పనులు సరేసరి. ప్రత్యేక అధికారుల పాలనలో ఏ చిన్న మీటింగ్ జరిగినా తమ జేబు నుంచే పెట్టుకోవాల్సి వస్తోందని కార్యదర్శులు వాపోతున్నారు. ఇలా ఒక్కో నెలకు రూ.50 నుంచి రూ.80 వేల వరకు, పెద్ద పంచాయతీలకు రూ.లక్ష నుంచి రూ.ఐదు లక్షల వరకు మెయింటెనెన్స్ ఖర్చవుతున్నదని చెప్తున్నారు. ఈ క్రమంలోనే ఒక్కొక్కరు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల దాకా అప్పు చేసి పాలన సాగిస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి పంచాయతీలకు నిధులు కేటాయించవలసిందిగా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ వీరయ్య భార్య త్రివేణి ఆకస్మిక మృతి

**నివాళులర్పించి, పాడే మోసిన వనమా రాఘవ**







**సుజాతనగర్, సూర్య(మేజర్ న్యూస్) –** సుజాతనగర్ మండల మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య భార్య బత్తుల త్రివేణి మంగళవారం ఆకస్మిక మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు వీరయ్య స్వగృహానికి వెళ్లి బత్తుల త్రివేణి మృతికి సంతాపం తెలిపి ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో వనమా రాఘవ పాల్గొని పాడే మోసారు. రాఘవకు అత్యంత ఆప్తులైన సుజాతనగర్ మండల మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య సతీమణి త్రివేణి ఆకస్మిక మృతి పట్ల ఉబికి వస్తున్న దు:ఖాన్ని ఆపుకోలేక కన్నీటి పర్యంతమైయ్యారు. బత్తుల వీరయ్యను రాఘవ, మండల నాయకులు ఓదార్చారు. వనమా రాఘవ వెంట మాజీ మాజీ ఉర్దూగర్ చైర్మన్ ఎస్ కే అన్వర్ పాషా, కొత్వాల సత్యం, ముత్యాల రమణమూర్తి ,చుంచుపల్లి మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, లక్ష్మీదేవిపల్లి మండలం బిఆర్ఎస్ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు సంకుబాపన అనుదీప్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తులసి రెడ్డి, సుజాతర్ మండల కార్యదర్శి సత్యనారాయణ, వినోద్, ఏనుగుల శ్రీను,ఎండీ గౌస్, సురేందర్, తమ్మిశెట్టి అశోక్, ఎండి మజీద్, రెడ్డి బ్రదర్స్, పోకల నాగేష్, రమేష్, కొయ్యడ శీను, పెయింటర్ రాజేష్, కరాటి శ్రీనివాస్ యాదవ్, రాజేందర్, హుస్సేన్,సురేందర్, సయ్యద్ హైమత్, బొందుగుల శ్రీధర్, నారకట్ల శేఖర్,పాల్వంచ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పూసల విశ్వనాథం,తుంపూరి ప్రసాద్, ఆవునూరి చంద్రయ్య, సుజాతనగర్ మండల మహిళా బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు కనుకుంట్ల నిర్మల, గడ్డం వెంకటేశ్వర్లు, ఎగ్బాల్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# సీతారామపురం గ్రామంలో విషాదం

రెండేళ్లకోసారి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సమ్మక్క సారాలమ్మ జాతరలో పాల్గొంటే తమ పాపాలు తొలగిపోతాయని భావించడం ఒక ఎత్తు... అయితే







వీరిని ఆపడం ఎవరి తరం కాలేదు. పేదరికంలో మగ్గుతున్న మా బతుకులు మీకు కనిపించలేదా అని సమ్మక్క సారాలమ్మ వన దేవతలను విలపిస్తూ ప్రశ్నించడం పలువుర్ని ఆశ్చర్య చకితులను చేసింది. మృతులు, క్షతగాత్రులు అభం శుభం తెలియని అందరూ ఆదివాసులే కదా వారు మాత్రం అడవి బిడ్డలు కాదా అని ప్రశ్నించడం అందర్ని కలచి వేసింది. వివరాల్లోకి వెళితే... అశ్వాపురం మండల పరిధిలోని సీతారాంపురం కాలనీకి చెందిన సుమారు 26మంది వరంగల్ జిల్లా మేడారం సమ్మక్క సారక్క మొక్కులు చెల్లించుకోవడానికి వెళ్లారు. ఆదివారం తిరిగి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం సీతారాంపురం గ్రామానికి తిరిగి వస్తుండగా తాడ్వాయి సమీపంలో మంచినీరు త్రాగడానికి ఆగిన ట్రాక్టర్ ని ఇసుక లారీ అతివేగంగా వచ్చి బలంగా ఢీ కొంది. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా ట్రాక్టర్ వెనుక భాగాన్ని ఢీకొనడంతో ట్రాక్టర్ ట్రాలీ సుమారు కొన్ని అడుగుల ఎత్తు పైకి ఎగరడంతో దానిలో ఇద్దరు మహిళలు జాతీయ రహదారిపై పడిపోయారు. ఇసుక లారీ ఇద్దరి మహిళలపై దూసుకుపోవడం ట్రక్కు బోల్తా పడటంతో ప్రాంతమంతా రెండు మృతదేహాలు మరోపక్క చెల్లాచెదురుగా ఇరుపక్కల పడిపోయిన క్షతగాత్రులను చూసి ఆ ప్రాంతమంతా విషాదఛాయలు అలముకున్నాయి.

వేసవి సెలవులు కూడా నడుస్తుండటంతో కుటుంబ సమేతంగా వెళ్లొద్దామని అనుకున్నారేమో వాళ్లు... అనుకుందే తడువుగా అందరూ జాతరకు బయలుదేరారు. జాతరలో తమ మొక్కులు చెల్లించుకొని తిరిగి వస్తున్నారు. ఈ అమాయకులకేమి తెలుసు... దారి మధ్యలో కాల యముడు దారి కాచి ఉన్నాడని... వారిని కబలిస్తాడని ఎవ్వరూ ఊహించలేదు. ఇంకేముంది లారీ రూపంలో వచ్చి ఇద్దరి ప్రాణాలు బలి తీసుకోగా, 17మందిని గాయాల పాలు చేసింది. ఈ సమాచారం అందుకున్న పస్రా సిఐ గద్ద రవీందర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తమ సిబ్బందితో హుటా హుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. పల్టీ కొట్టిన ట్రాలీని తీసి, మృత దేహాలను, అంబులెన్స్ ద్వారా ములుగు, వరంగల్ ఎంజీఎం ఆసుపత్రులకు తరలించారు. ప్రధాన రహదారిపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో, ఎటువంటి ఇబ్బందులు లేకుండా సిబ్బందిని ఏర్పాటు చేశారు. అనంతరం లారీ డ్రైవర్ ని అదుపులోకి తీసుకున్నారు.

**అంతా ఆదివాసులే దినసరి కూలీలు....**

పేదరికంతో కొట్టు మిట్టాడుతూ దేవతకు మొక్కు చెల్లించాలని ఎంతో సంతోషంతో బయలుదేరిన వారి కుటుంబాల్లో పెద్ద దిక్కు కోల్పోవడం, తోబుట్టువులు మరణించడం, బంధువులు క్షతగాత్రులుగా మిగిలిపోవడం దిక్కుతోచని స్థితిలో కుటుంబాల్లో విషాదం మిగిల్చిన మేడారం దేవత మృత దేహాలను ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధువుల ఫిర్యాదు మేరకు సీఐ గద్ద రవీందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అనారోగ్యంతో బాలింత మృతి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** : మండలంలోని కాకర్ల గ్రామానికి చెందిన సిద్దెల శ్రావణి(21)అనే బాలింత మహిళ అనారోగ్యతో చికిత్స పొందుతూ మంగళవారం మరణించింది. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రావణి తన తొలి కాన్పు కొరకు కల్లూరు మండలం చిన్న కోరుకొండి తల్లిగారి ఇంటికి వెళ్ళింది. ప్రసవంలో పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. కొన్ని రోజుల అనంతరం శ్రావణికి తీవ్రంగా జ్వరం రావడంతో పుట్టింటి వారు చికిత్స చేయించారు. జ్వరం తగ్గక పోవడంతో శ్రావణి భర్త సిద్దెల కిషోర్ ఆమెను కొత్తగూడెంలో ఓ ఆసుపత్రి లో చికిత్స చేయించాడు. ఎంతకు జ్వరం తగ్గక పోవడంతో శ్రావణి ని చికిత్స కొరకు ఖమ్మం తీసుకువెళ్లారు. తీవ్ర అనారోగ్యం కారణం చేత శ్రావణి చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచింది. దింతో కాకర్ల గ్రామంలో విషాద ఛాయలు అలమూకున్నాయి.

సూర్య
www.suryaa.com
బుధవారం 21, మే, 2025

## బిజెపి ఆధ్వర్యంలో నేడు ఇల్లందు లో తీరంగా ర్యాలీ



**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)–** భారత సైనికులకు సంఘీభావంగా నేడు సాయంత్రం నాలుగున్నర గంటలకు ఇల్లందు పట్టణంలో తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు సుచిత్ర పాసి, జిల్లా నాయకులు గూగులోత్ రాందాస్ నాయక్, శివకుమార్ కండెల్వాల్, కొల్లి సంజీవరెడ్డి తెలిపారు. ఇటీవల జమ్మూ కాశ్మీర్ పెహల్గాం లో హిందువులనే టార్గెట్ చేసి టెర్రరిస్టులు ఘూతకానికి పాల్పడ్డారని, అనంతరం పాకిస్తాన్లోని టెర్రరిస్టుల స్థావరాల మీద భారత సైనికులు జరిగిన పోరాటానికి మద్దతుగా దేశవ్యాప్తంగా సైనికులకు సంఘీభావంగా తీరంగి ర్యాలీ జరుపుతున్నారని వారు తెలిపారు.అయితే ఇందులో భాగంగానే నేడు ఇల్లందులో జరప తలపెట్టిన ర్యాలీలో ప్రజలందరూ పాల్గొనాలని వారు కోరారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట,సూర్య (మేజర్‌న్యూస్) –** మండలపరిధిలోని అంకంపాలెం గ్రామానికి చెందిన సోడెం జయకి యూత్ కాంగ్రెస్ దమ్మపేట మండల అధ్యక్షులు కాక రమేష్ సహాయంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బాధితులకు మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిన్నంశెట్టి యుగంధర్,అంకంపాలెం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడే వెంకటరావు, వల్లెపు రాజు, కోండ్రుసాయి, నందిగాం గౌతం, కోండ్రు శ్రావణ్, కూరం జయంత్, సోడెం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తాసిల్దార్ ని సన్మానించిన జిల్లా దిశా కమిటీ సభ్యురాలు



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)–** దమ్మపేట మండల నూతన తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన భగవాన్ రెడ్డి ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశా కమిటీ సభ్యురాలు యేసు మణి, దమ్మపేట మండలం కాంగ్రెస్ నాయకులు రొయ్యల కుమార్ మర్యాదపూర్వకముగా కలిసి వారిని శాలువాతో సత్కరించారు. ఈ ప్రజా ప్రభుత్వం నూతనంగా ఎమ్మార్వోని యమించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

## లారీ ఢీ కొట్టడంతో వృద్ధుడు మృతి

### జాతీయ రహదారిపై కుటుంబ సభ్యులు ధర్నా



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) :** టిప్పర్ లారీ ఢీకొట్టడంతో వృద్ధుడు మృతి చెందిన సంఘటన ఎర్రగుంట లో జరిగింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో కొంతకాలంగా చంద్రుగొండ గ్రామానికి చెందిన మహమ్మద్ మౌలానా( 70) నివాసం ఉంటున్నారు. ఆయన ద్విచక్ర వాహనంపై మంగళవారం ఎర్రగుంట మసీదుకు వెళ్లే క్రమంలో జాతీయ రహదారి పై సత్తుపల్లి నుండి కొత్తగూడెం అతివేగంగా వెళ్తున్న బొగ్గు టిప్పర్ లారీ ఢీ కొట్టడంతో మౌలానా అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహం చెల్లాచెదురుగ పడిపోయింది. మృతుడి కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని వారి కుటుంబానికి న్యాయం చేయాలని నష్టపరిహారం చెల్లించాలని జాతీయ రహదారిపై ధర్నా చేశారు. సంఘటన స్థలానికి అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ నాగరాజు సిబ్బందితో వచ్చి కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.





## ఈ నెల 25 భద్రాచలం రాజ్యాంగ రక్షణ సదస్సుకు భారీగా తరలి రండి

**ముఖ్యఅతిథిగాఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రాక...**

**రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో అద్దంకికి ఆత్మీయ సన్మానం...**

**జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి**



**ఇల్లందు,సూర్య(మేజర్‌న్యూస్)–** భారత రాజ్యాంగంపై మనువాదులు చేసే కుట్రలను తిప్పి కొట్టడానికి భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సు పేరిట ఈనెల 25న భద్రాచలం పట్టణంలో జరిగే సదస్సుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ ప్రజలు భారీగా తరలిరావాలని జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి పిలుపునిచ్చారు.ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని ఇల్లందు పట్టణంలో సింగరేణి గ్రౌండ్‌లో ఇల్లందు పట్టణ అధ్యక్షులు వేమూరి సాల్మన్ రాజు అధ్యక్షతన నిర్వహించిన జాతీయ మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, భద్రాచలం నియోజకవర్గ నాయకులు రుంజా సుమన్‌లతో కలిసి పాల్గొని రాజ్యాంగ పరిరక్షణ సదస్సు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మార్చాలని మనువాదుల కుట్రలను వ్యతిరేకిస్తూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు ఈనెల 25న భద్రాచలం పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు ముఖ్యఅతిథిగా, ప్రధాన వక్తగా బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ పాల్గొంటారని తెలిపారు.అనంతరం ఇటీవల ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ అద్దంకి దయాకర్‌కు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు దీనిలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బల్లెం లక్ష్మణ్, సందా ప్రవీణ్, పట్టణ కార్యదర్శి అబ్బూరి సునీల్, నాయకులు మేడిపల్లి బాబురావు, అంబటి కొండలరావు, పిల్లి బాబురావు, వేమూరి రాజు, గుండమల్ల నాగేంద్రం, దేవీ నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట విత్తనాల పంపిణీతో రైతు సంక్షేమానికి మరో మెట్టు ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా రైతన్నల భూసారం పెంచే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోంది.ఈ క్రమంలో దమ్మపేట మండల కేంద్రంలో విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని విత్తనాలను స్వయంగా రైతులకు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి రైతులకు మద్దతుగా నిలవాలన్న ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘం చైర్మన్ ఎల్లిన రాఘవరావు ,వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, సొసైటీ డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు,రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి తీసుకురావలనే కుట్రలు

**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్**



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** పోరాడి సాధించుకున్న 29 కార్మికచట్టలను నాలుగు కోడ్లు గా మార్చి కార్మికులను బిక్షగాళ్లను చేసే కుట్రలకు బీజేపీ ప్రభుత్వం పాల్పడుతున్నదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డా రవికుమార్ అన్నారు. మంగళవారం జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగాంగా సీఐటీయూ , ఏఐటీయూసీ పాల్వంచ పట్టణ కమిటీల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ రంగ పరిశ్రమలను రైల్వే, విమానాశ్రయలు, సముద్ర ఫోర్ట్ లు కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని, ఆయన విమర్శించారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రయివేట్ కంపినీలకు కట్టబెట్టి స్మార్ట్ మీటర్ల పెరుమీదా ప్రజలను దోపిడీ చేయడానికి గేట్లు తెరుస్తున్నారని, నూతన విద్యావిధానం పేరు మీదా చరిత్రను మరుగుపర్చి మతపరమైన అంశాలతో దేశాన్ని నాశనం చేయడానికి పునుకొన్నారని, రాజ్యాంగంలో ప్రజలకు కల్పించిన స్వేచ్ఛా స్వాతంత్రాలను హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి తీసుకురావలనే కుట్రలు చేస్తున్నారని, అందుకే జులై 9న జరిగే సమ్మెలో కార్మికవర్గం పెద్దఎత్తున పాల్గొని ప్రజా వ్యతిరేక విదానాలపై కలిసి కట్టుగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ కే సత్య, ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి నాగేశ్వరరావు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు సీఐటీయూ నాయకులు బుస్సా మోగిలి, రోజా, సురేందర్ పాల్గొన్నారు.

## మ్యాచింగ్ గ్రాంట్ చెక్ అందజేసిన జిఎం షాలేం రాజు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** జీకే ఓసి ఈపి ఆపరేటర్ లేట్. మూల్చంద్ మణుగూరు పీకే ఓసిలో డంపర్ పై విధులు నిర్వహిస్తూ దురదృష్టవశాత్తు డిసెంబర్ 19వ తేది యాక్సిడెంట్ అయ్యి మరణించడం జరిగింది. మరణాంతరం సింగరేణి ఉద్యోగుల నెలసరి జీతం నుండి రూ 20చొప్పున రికవరీ చేసి కంపెనీ మొత్తంగా రూ 10,46,892 లక్షల చెక్కును లేట్. మూల్చంద్ సతీమణి హరిదేవి విశ్వకర్మ కు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు అందజేశారు. మేనేజ్మెంట్ షేర్ రూ 10 లక్షలు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసి ఎఫ్.డి.ఆర్ (ఫిక్స్ డిపాజిట్ రిసిప్ట్)ను అందజేశారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ మూల్చంద్ విధి నిర్వహణలో మరణించడం చాలా బాధాకరమని, వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ.ఉపేంద్ర బాబు, ఎస్ ఓ టు జిఎం జివి కోటిరెడ్డి, డిజిఎం(పర్సనల్) బి శివ కేశవ రావు, జీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం శ్రీ రమేష్, జీకే ఓసి యాక్టింగ్ మేనేజర్ వివి మధుకర్, ఏరియా ఏస్టేట్స్ ఆఫీసర్ బి. తౌరియా, జీకే ఓసి సంక్షేమాధికారి ఎండి. ఖలీల్ అహ్మద్, జీకే ఓసి ఏఐటియుసి పిట్ సెక్రెటరీ ఎం.ఆర్.కే.ప్రసాద్, ఐఎన్టియుసి పిట్ సెక్రెటరీ గోపు కుమార్, ఇతర యూనియన్ ప్రతినిధులు కే. రాములు, జె.గట్టయ్య, సిహెచ్. సాగర్, కే.సౌజన్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసీల అభివృద్ధే పోలీసుల లక్ష్యం






**మావోయిస్టులకు సహకరించొద్దు**

**ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్**

**గిరిజన కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ**

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో నివసించే ఆదివాసి ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించడమే భద్రాద్రి జిల్లా పోలీసుల లక్ష్యమని భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళ వారం చర్ల మండలంలోని అత్యంత మారుమూల ప్రాంతమైన చెన్నాపురంలో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎస్ పి చర్ల సిఐ రాజు వర్మతో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారికి విద్య, వైద్యం, రవాణా వంటి మౌలిక సదుపాయాలను అందించడమే లక్ష్యంగా తాము పని చేస్తున్నామని తెలిపారు. మావోయిస్టులు ఆదివాసి గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆటంకపరుస్తూ ప్రజలను తీసుకు వెళుతున్నారన్నారు. మావోయిస్టు పార్టీ సభ్యులకు ఎటువంటి సహాయ సహకారాలు అందించవద్దని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలోకి కొత్త వ్యక్తులు ప్రవేశించినా, అనుమానాస్పదంగా సంచరించినా వారి గురించి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అనంతరం గ్రామంలోని 90 కుటుంబాలకు నిత్యవసర వస్తువులను, మహిళలకు చిన్న పిల్లలకు దుస్తులను పంపిణీ చేశారు. గ్రామాల్లోని యువకులకు వాలీబాల్ కిట్లను అందజేశారు. గ్రామీణ యువత నైపుణ్యాన్ని పెంపొందించుకొని క్రీడల్లో రాణించాలని, చదువుతోపాటు క్రీడల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. సమావేశం అనంతరం చెన్నాపురం చిన్నారులతో కాసేపు సరదాగా గడిపిన ఎస్పి వారికి తినుబండారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ్, సిఆర్పిఎఫ్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏరియాలో కారుణ్య నియామక పత్రాల అందజేత




**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్, మరణించిన కార్మికుల అర్హత కలిగిన డిపెండెంట్లకు కారుణ్య నియామకాల కొరకు ధరఖాస్తు చేసుకున్న కార్మికుల పిల్లలకు మంగళవారం కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు కారుణ్య నియామక పత్రాల అందజేసారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఎండి ఆదేశాల మేరకు 2018 సంవత్సరము నుండి కారుణ్య నియామకాలను జరుగుతున్నవి ప్రస్తుతం ఈ నెలలో అత్యధికంగా 19 మందికి కారుణ్య నియామకాల పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇచ్చిన ఈ అవకాశాన్ని శ్రద్ధగా క్రమశిక్షణతో నాగాలు లేకుండా పని చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని, రానున్న కాలంలో వారి విద్యార్హత కు తగిన స్థాయిలో ఉద్యోగాలను పొందాలని ఆకాంక్షించారు. కారుణ్య నియామక ప్రక్రియ ప్రారంభం అయిన అప్పటి నుండి ఇప్పటి వరకు మొత్తంగా కొత్తగూడెం ఏరియాలో 669 మందికి కారుణ్య నియామక పత్రాలు అందచేశామని వారు కంపనిలో బదిలీ వర్కర్ లాగ నియమకాము అయ్యి కంపనీ నిర్వహించిన అంతర్గత పరీక్షలలో అర్హత సాధించిన వారు ప్రమోషన్ పొంది వివిధ పోస్టులలో పని చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా డిపెండెంట్ ఉద్యోగమును పొందిన వారసులు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞులై ఉండాలని, అలాగే సింగరేణిలో ఉద్యోగం లభించడం అదృష్టంగా భావించాలని వారికి లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఈ మధ్యకాలంలో అత్యధికంగా నూతనంగా ఉద్యోగాలలో చేరిన బదిలీ వర్కర్స్ ఎక్కువమంది గైర్హాజరు అవుతున్నారని, ఉద్యోగాల పట్ల శ్రద్ధ కలిగి గైర్హాజరు చేయకుండా విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటు జిఎం జి.వి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎం. మురళి, యూనియన్ ప్రతినిధులు, ఇతర సిబ్బంది, ఉద్యోగ నియామక పత్రాలు అందుకొనుట కొరకు వచ్చిన అభ్యర్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లు రద్దయ్యేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం

**సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ**

**జూలై 9 సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని పిలుపు.**

**ఏరియా జిఎం కార్యాలయం ముందు ధర్నా.**




**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వం పై కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం చేయాలని, లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు భూక్య రమేష్, గుడెల్లి యాకయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక రుద్రంపూర్ ఏరియా జిఎం కార్యాలయం ఎదుట ప్ల కార్డ్లతో నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెరిగిన ధరలు తగ్గించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మొద్దని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కోలిండియా వేతనాలు అమలు చేయాలని, కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులతో పాటు సింగరేణి పనిచేస్తున్న ఉద్యోగస్తులు, పర్మనెంట్ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మిక వర్గం అంతా ఒక్క తాటి మీద ఉండి సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రవి కుమార్, తాండ్ర విజయ్ కుమార్, కాంట్రాక్ట్ కార్మికులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 22న జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలు

**కోచ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.ఈశ్వర్**

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) –** ఈ నెల 24వ తేదీ నుంచి 27వ తేదీ వరకు సబ్ జూనియర్స్,జూనియర్,యూత్ విభాగాల్లో మంచిర్యాల జిల్లాలో "టైసన్ కప్ స్టేట్ ఓపెన్ బాక్సింగ్ చాంపియన్ షిప్" జరుగుతుందని జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, కోచ్ జి.ఈశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అలాగే తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో జూనియర్ 44కేజీల నుండి 60 కేజీల 7 విభాగాల్లో రాష్ట్ర జట్టు ఎంపిక చేసి గోవాలో జరిగే జాతీయ ఓపెన్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.కావున అర్హత కలిగిన బాక్సర్లు ఈనెల 22వ తేదీన ఉదయం 7గంటల లోపు కొత్తగూడెం లోని ప్రగతి మైదానంలో జరుగు జిల్లా స్థాయి పోటీలకు హాజరు కావాల్సిందిగా కోరారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్ 7893669676 కు సంప్రదించాలని కోరారు.

# ప్రతి స్కూల్ బస్సుకు ఫిట్నెస్ తప్పనిసరి

**జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ**



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో వివిధ స్కూల్ బస్సుల డ్రైవర్లకు బస్సు ఫిట్నెస్, రహదారి భద్రతపై జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ వాహనం నడిపే ముందు ఫిట్నెస్ చెక్ చేసిన తర్వాతనే పిల్లలను బస్సులలో ఆహ్వానించాలని, ప్రతి వాహనానికి అటెండెంట్ ఉండాలని, ప్రతి నెల డ్రైవరు తమ ఆరోగ్యం చెక్ అప్ చేసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని,చట్ట ప్రకారం నడుచుకోవాలని, స్కూల్ యాజమాన్యాలు, డ్రైవర్లు బాధ్యతగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా స్కూల్ బస్సు పాటించవలసిన నియమాల గురించి కరపత్రాలు విడుదల చేశారు.

# బిఎస్పి చర్ల మండల అధ్యక్షుడిగా కొండా చరణ్



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** బహుజన సమాజ్ పార్టీ ఉద్యమ అవసరాల రీత్యా చర్ల మండలం అధ్యక్షుడిగా కొండా చరణ్ ను నియమించామని పార్టీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడు కుమ్మరి రాంబాబు ప్రకటించారు.మంగళవారం చర్ల మండల బిఎస్పీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల అత్యవసర సమావేశంలో పాల్గొన్న కుమ్మరి రాంబాబు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను బహుజన సమాజ్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని, ఈ కారణంగానే చర్ల మండలంలో అన్ని గ్రామాల్లో మంచి పట్టున్న నాయకుడు కొండా చరణ్ ను మండల అధ్యక్షుడిగా నియమించామని తెలిపారు.ఆయన నాయకత్వంలో మండలంలో బిఎస్పీ మరింత బలోపేతమవుతుందన్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కొండా చరణ్ మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి మండలంలోని ప్రతీ గ్రామంలో బిఎస్పీ ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జి సామల ప్రవీణ్, నియోజకవర్గ కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎంపీఎఫ్ రీజనల్ కమిషనర్‌ని సన్మానించిన తుడుందెబ్బ నాయకులు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) –** కొత్తగూడెం సింగరేణిలోని సీఎంపీఎఫ్ (కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ) రీజనల్ కమిషనర్ మట్టా కనకమ్మ ని తుడుందెబ్బ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా సనప కోటేశ్వర రావు తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ వారిని కలవటం వారు ఒక ఆదివాసీ బిడ్డగా ఈ స్థాయికి రావడం ఆనందం వ్యక్తం చేశారు. వారు స్టెనో స్థాయి నుండి అంచలు అంచలుగా రీజనల్ కమిషనర్ స్థాయికి రావటం ఒక ఆదివాసీలు ఆనందించ దగ్గ విషయం అని ,ఆదివాసీలకు ఒక ఆదర్శంగా నిలిచారన్నారు. ఇప్పుడు ఉన్న ఆదివాసీ యువత ,మహిళలు వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు పొందాలని, ఆదివాసీ మహిళలు చాలా వెనుక బడి ఉన్నారని తను ఒక మహిళ ఐన కూడా ఈ స్థాయిలో ఉండటం ఆనందించ దగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రంలో కొత్తగూడెం తుడుందెబ్బ డివిజెన్ అధ్యక్షులు పాయం లక్ష్మీనర్సు, వర్స నరసింహ రావు, చించుపల్లి మండల అధ్యక్షులు, కోరేం కృష్ణయ్య, చుంచుపల్లి మండల అధ్యక్షులు, తాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 21 మే 2025

# నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

## – నిరసన ప్రదర్శన చేసిన కార్మిక సంఘాల జేఏసీ .



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని కేంద్ర వి బిప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విద ఉపసంహరించుకోవాలని కార్మిక సంఘాల జేఏసీ పిలుపుమేరకు సత్తుపల్లి పట్టణంలో బస్టాండ్ రింగ్ సెంటర్ లో నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ ఏఐటియు సి జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మటూరు రామకృష్ణ సిఐటియు జిల్లా నాయకులు కొలిగిపోగు సర్వేశ్వర రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక కోడ్స్ ను అమలు చేయడంలో తీవ్రంగా చురుగ్గా వ్యవహరిస్తూ శ్రామిక ప్రజలపై బానిసత్వ పరిస్థితులను పెంపొందించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని కేంద్ర కార్మిక సంఘాలు సమైక్యలు పని గంటలు కనీస వేతనాలు సామాజిక భద్రత పని పరిస్థితులకు సంబంధించిన కార్మికుల అన్ని ప్రాథమిక హక్కులకు తీవ్రమైన సవాలుగా పరిగణిస్తున్నాయని, యూనియన్ గుర్తింపు సామూహిక బేర సారాలు ఆందోళనలు పోరాటాలు మరియు సమ్మె హక్కులతో సహా నిరసన చేసే ఏ విధమైన సామాజిక అభిప్రాయ వ్యక్తీకరణలకు సంబంధించిన అన్ని హక్కులను లాక్కోవాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని వారు అన్నారు. దేశం అసమానతలు పెరుగుతున్నాయని ఐదు శాతం జనాభా కలిగిన కార్పొరేట్ పెట్టుబడుదారులు బడా వ్యాపారస్తుల సంపద 70 శాతం పెరుగుగా మరో ప్రక్క పేద మధ్యతరగతి కార్మిక వర్గం నుండి వచ్చిన 50 శాతం మందికి సంపదలో కేవలం మూడు శాతం మాత్రమే ఉంటే కేంద్రంలో పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం అసమానతలను పెంచి పోషిస్తుందని, పేదలను మరింత పేదలుగా ధనవంతులను మరింత ధనవంతులుగా చేసే కుట్రలో భాగంగానే అసమానతలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి ప్రస్తుత పాలనలో 10 ఏళ్లకు పైగా పేదరికం 17% పెరిగిందని ప్రఖ్యాతార్థిక సంస్థలు నిర్వహించిన సర్వేలో అంతర్జాతీయ అధ్యయనాల ప్రకారం 2018లో 90% కుటుంబాలు కనీస ప్రమాణాల కంటే గడిపేదలుగా జీవిస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన బిఎస్ఎన్ఎల్ ఎల్ఐసి బ్యాంకులు రైల్వే స్టేషన్ విమానశ్రయాలను ఇప్పటికే ప్రైవేటీకరణ చేసి దేశ సంపద మొత్తం కార్పొరేట్ చేతుల్లో పెడుతుందని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేసి కార్మికులు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో టి యు సి ఐనాయకులు రవి కృష్ణ వెంకటేష్ బాజీ వెంకటేష్ వ్యవసాయ కార్మిక సంఘ నాయకులుయోబు ఏఐటీయు సి నాయకులు శ్రీను రాంబాబు పుల్లయ్య వెంకటేశ్వరరావు సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## పోనేకల్ రైతు వేదికలో రైతునేస్తం





**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**

రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా "వానకాలం పంటలు – సూచనలు" శిక్షణ కార్యక్రమాన్ని పొన్నెకల్ రైతువేదిక నుంచి మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారుల తో పాటు రైతులు హాజరు కావడం జరిగినది . తదుపరి వానకాలం పంటకాలం సమీపిస్తున్న తరుణంలో రైతులు విత్తనాలను అధీకృత విత్తనాల షాప్ ల నుండి మాత్రమే కొనుగోలు చేయాలని , సంబంధిత బిల్లులను పంట కాలం భద్రపరచుకోవాలని రైతులకు సూచించడం జరిగింది. రాత్రి వేళ్ళలో అనుమానాస్పద విక్రయాలు గ్రామాలలో చేపట్టిన, గుడ్డ సంచులలో పత్తి విత్తనాలు అమ్మిన సమీప వ్యవసాయ విస్తరణ అధికారి కి లేదా మండల వ్యవసాయ విస్తరణ అధికారి కి సమాచారం అందచేయాలని సూచించడం జరిగింది. తదుపరి అరెకోడు మరియు పొన్నేకల్ గ్రామలలో వ్యవసాయ విస్తరణ అధికారులకే నమోదు చేస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం ను మండల వ్యవసాయ పర్యవేక్షించి తగు సూచనలు చేయడం జరిగినది శిక్షణ .ఈ కార్య్రక్రమంలో ఎం ఏఓ జె ఉమా నగేష్, ఏఈఓస్ హిమబిందు, ఆదర్శ్, శ్రీకావ్య , వంశీ పాల్గొన్నారు

## జనాజ వాహన సౌకర్యం కల్పించాలి..

### –జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు సయ్యద్ సాదిక్ అలీ వినతి...

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**



ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతానికి జనాజ వాహన సౌకర్యాన్ని కల్పించాలని కోరుతూ.. రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు, సయ్యద్ సాదిక్ అలి ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఐడిఓసి భవనములో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు వినతి పత్రం సమర్పించారు..ఈ సందర్భంగా సయ్యద్ సాదిక్ అలీ మాట్లాడుతూ..ముస్లిం మైనారిటీలకు చెందిన. పార్థివదేహాల (మయ్యత్) ఖననం నేపథ్యంలో సంచార జనాజా వాహనం తప్పనిసరి అయినదని, ఖమ్మం నగరంలోని పలు ఖబరస్థాన్ ల వద్దకు రవాణా ద్వారా పార్థివదేహాలను ఖననం చేసేందుకు నూతన జనాజ సంచార వాహనాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు..నూతన జనాజా సంచార వాహన ఏర్పాటు జరిగే వరకు ఖమ్మం కార్పొరేషన్లో అందుబాటులో గల జనాజ సంచార వాహన సేవలను ప్రారంభించాలని వినతిలో కోరారు..

ఈకార్యక్రమంలో రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాత ముస్లిం మైనారిటీ ప్రజలు తదితరులు న్నారు..

## పిడుగుపాటు బాధితుల కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మే 20)మండల పరిధిలోని బాజుమల్లయిగూడెం గ్రామంలో సోమవారం మేకలు గొర్రెలు మేపటానికి పొలానికి మేకలమే పటానికి వెళ్ళి పిడుగుపాటుకు గురై తీవ్రంగా గాయపడిన మద్దెల లక్ష్మయ్య ఆయన భార్య లక్ష్మిలను పిడుగు పాటుకు గురైనారు .జీవాలు చనిపోయిన లక్ష్మయ్య కుటుంబానికి చెందిన 17 గొర్రెలకు మేకలు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని,సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్ ఒక ప్రకటనలో కోరారు.లక్ష్మయ్యది నిరుపేద కుటుంబం ఆ జీవాలపైనే ఆధారపడి బ్రతుకుతున్న కుటుంబం.ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చనిపోయిన గొర్రెలకు కూడా నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు.ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం చేయాలని స్థానిక శాసనసభ్యులు రాందాస్ నాయక్ ఆయన కోరారు. ఏదో రకంగా ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు.ప్రకృతి వైపరీత్యాలతో సంభవించే ప్రమాదాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

## తమ అభిమాన హీరోకి జన్మదిన శుభాకాంక్షలు

### – ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు.



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

చలనచిత్ర నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. నందమూరి వారసుడు జూనియర్ ఎన్టీఆర్ 42వ జన్మదిన వేడుకలను వి.ఎం.బంజర్ రింగ్ సెంటర్లో మందడపు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల కేకును కత్తిరించి ఎన్టీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బీసీ కాలనీ మసీదు నుండి వీ.ఎం.బంజర్ రింగ్ సెంటర్ లో ఎన్టీఆర్ అభిమానులు బైక్ ర్యాలీ నిర్వహించారు. తమ అభిమాన హీరో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ పులిహోర, స్వీట్లు, పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు, టిడిపి అభిమానులు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## నేడు పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

### – వి ఎం బంజర్‌లో హనుమాన్ జయంతి మహోత్సవానికి సర్వం సిద్ధం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



హనుమాన్ జయంతిని పురస్కరించుకుని 22 తేది గురువారం వియం బంజర్ లోని అభయాంజనేయస్వామి ఆలయంలో స్వామివారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించెందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. 21 వ తేది బుధవారం అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ఉదయం 6 గంటలకు మండప పూజలు గర్తనాస్యం, బీజనాస్యం, ధాతునాస్యం, నిర్వహించి 8.52 గంటలకు శతభిష నక్షత్ర యుక్త మిధున లగ్న పుష్కరాంశం నందు యంత్ర శుభముహూర్తాన గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభోగమేతంగా నిర్వహించనున్నారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ప్రధాన అర్చకులు శ్రీరంగం శ్రీనివాస చారి, వేద పండితులు సమస్త యజ్ఞ, హోమ పూజా విధానం సిద్ధం చేశారు. హనుమాన్ జయంతి ఉత్సవాలకు అభయాంజనేయ స్వామి ఆలయాన్ని సింధూర తిలక వర్ణంలో ముస్తాబు చేశారు. గురువారం ఉదయం 6 గంటల నుండి సుప్రభాత సేవ మంగళ తోరణం, విశ్వక్సేన పూజ, వాసుదేవ పుణ్యాహవచనం, హనుమాన్ రక్ష కంకణం, 108 బిందెలతో జలాభిషేకం, హనుమాన్ చాలీసా సహస్రనామార్చణలు, మహా నివేదనలతో మంత్రపుష్ప పూజ తీర్థప్రసాద వితరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అంజనీ పుత్రుడు, శ్రీరామ బంటు, పవన పుత్రుడు, బజరంగబలి, కేసరి నందనుడు, శ్రీరామదూత, వీర హనుమాన్, అభయ ఆంజనేయ స్వామి కనులారా దర్శించి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని తిలకించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని పెనుబల్లి మండల భక్తజన కోటికి ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం పలుకుతున్నారు.

# నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలి...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ప్రణాళికాబద్ధంగా విత్తనాల స్టాక్ అందుబాటులో పెట్టుకోవాలి**
**-రైతులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు**
**-విత్తనాల విక్రయం, ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైలర్లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలోని రైతులకు నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విత్తనాల విక్రయం, ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైలర్లతో నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల గ్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో విత్తనాల డీలర్లు నిబంధనలు పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్ముతున్నారని, 99 శాతం వరకు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, ఒక్క శాతం కూడా పొరపాట్లు జరగకుండా రాబోయే సీజన్ లో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు.జిల్లాలో రాబోయే వానాకాలం సాగుకు అవసరం అయ్యే విత్తనాలు ఏ ప్రాంతంలో ఎంత డిమాండ్ ఉంటుందో అంచనా వేసి దానికి అనుగుణంగా అక్కడ ఆ విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచిం చారు. జిల్లాలో రైతులంతా ఒకేసారి నాట్లు వేయకుండా, ప్రణాళిక ప్రకారం నాట్లు జరిగేలా చూడాలని, ప్రతి మండలం పరిధిలో ఎప్పుడు నాట్ల ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్ తయారు చేసుకోవాలని, వరియేతర పంటల సాగు దిశగా రైతులను



ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.రైతులకు విత్తనాలు అమ్మే సమయంలో నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. విత్తనాల బ్యాగ్ పై లేబుల్, నిల్వ చివరి గడుపు తేదీ మొదలగు వివరాలకు స్పష్టంగా తెలియజేసి అమ్మాలని అన్నారు. విత్తనాల అమ్మకం రికార్డ్ వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేసిన సమయంలో రికార్డులు అప్ డేట్ కాకపోతే చర్యలు తీసుకుంటామని అన్నారు. విత్తనాల అమ్మకం సమయంలో రైతులకు తప్పనిసరిగా తేది, విత్తనం వివరాలతో సహా రశీదు అందించాలని కలెక్టర్ తెలిపారు. విత్తనాలను లైసెన్స్ ఉన్న డీలర్లు, రిటైలర్లు మాత్రమే విక్రయించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలో ఎవరైనా అనధికారంగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. క్రాప్ బుకింగ్ సమయంలో ప్రతి రైతు దగ్గర విత్తనాలు ఎక్కడి నుంచి వచ్చాయో వివరాలు సేకరించాలని కలెక్టర్ ఏఈఓ లకు సూచించారు.జిల్లాలో విత్తనాల షాపుల తనిఖీ షెడ్యూల్ రూపొందించాలని, ఒక చెక్ లిస్ట్ తయారు చేసుకుని, ప్రతి షాపును పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని కలెక్టర్ తెలిపారు. గత సీజన్ లో జిల్లాలో పత్తి, మిర్చి వంటి పంటలు 300 నుంచి 400 ఎకరాలలో దాదాపు 100 మంది రైతులు నకిలీ విత్తనాల బాధితులయ్యారని, భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.రైతుల పక్షంగానే ప్రభుత్వం జిల్లా యంత్రాంగం పని చేస్తుందని, రైతులకు నష్టం చేకూర్చాలని ఎవరైనా వ్యాపారి భావిస్తే వారి పట్ల జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్న వివిధ చట్టాలను వినియోగించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే సంబంధిత డీలర్ల నుంచి రైతులకు శాస్త్రీయంగా నష్టపరిహారం అంచనా వేసి చెల్లించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు డీలర్లకు తెలిస్తే వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటించే విత్తన డీలర్ల పట్ల అనవసరపు చర్యలు అధికారుల వైపు నుంచి కూడా ఉండవని, అనవసరంగా ఇబ్బందులకు గురి చేసే ప్రక్రియ చేయవద్దని కలెక్టర్ తెలిపారు. మార్కెట్ లో డిమాండ్ లేని విత్తనాల రకాలు సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ విస్తరణ అధికారి మిర్చి, వరి, మక్క వివిధ రకాల పంటలలో ఉపయోగించకూడని విత్తనాల రకాలపై తన క్లస్టర్ పరిధిలో ప్రకటన జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వాసవిరాణి, వెంకటేశ్వర రావు, విజయచంద్ర, సరిత, మండల వ్యవసాయ అధికారులు, ఫర్టిలైజర్ రిటైలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు..

**- RPV.ఫౌండర్. సయ్యద్ సాదిక్ అలి..**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం నగరంలోని నాలుగవ డివిజన్ ప్రాంతంలో గల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్, రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాలుగవ డివిజన్ అధ్యక్షులు, షేక్ అక్బర్ కుమారుడు ముజాహీద్-నస్రిన్ ల వివాహ రిసెప్షన్ ( వలీమ) వేడుక ఖమ్మం నగరంలోని ఒకటవ డివిజన్లో గల కె.ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది.. ఈ వేడుకకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ తన సంస్థ బృందంతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు.. నూతన జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ పాలేరు బాధ్యులు డాక్టర్ నజీరుద్దీన్, రాజ్యాంగ పరిరక్షణ వేదిక గౌరవ సలహాదారులు మస్జిద్ ఏ ఫర్వాన్ ప్రెసిడెంట్ (సదర్) యాసిన్, ఉపాధ్యక్షులు డాక్టర్ నజీర్, జానీపాషా, గౌస్, జర్నలిస్ట్ జానీపాషా, మాజీ సదర్ మహమ్మద్ తదితరులున్నారు.

## బాగున్నారా....ఆప్యాయత పలకరింపుతో సత్తుపల్లి ఎమ్మెల్యే..

**డాక్టర్ మట్టా రాగమయి దయానంద్..**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఎలా ఉన్నారు.. కుశలమేనా...అంటూ... రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆప్యాయంగా పలకరించారు.. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఐడిఓసి నూతన కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో కలిసా రు... ఈమేరకు సయ్యద్ సాదిక్ అలీ తమ ఆర్.పి.వి. సంస్థ అంశాలు, రాజకీయ విశ్లేషణలతో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తో కాసేపు ముచ్చటించారు..

# ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు పటిష్ట కార్యాచరణ......

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,-సామాజిక మాధ్యమాల్లో ఎయిడ్స్ నియంత్రణ పట్ల ప్రచారం కల్పించాలి**
**-హెచ్ఐవి హెల్ప్ లైన్ నెంబర్ 1097 కు ప్రాచుర్యం కల్పించాలి**
**-హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నియంత్రణ, తీసుకోవలసిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

హెచ్.ఐ.వి. ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నియంత్రణ, తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నియంత్రణ పద్ధతుల పై అవగాహన కల్పన, హై రిస్క్ ఏరియాలో తీసుకుంటున్న చర్యలు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు ఎంత మంది సిబ్బంది ఉన్నారు, ఎన్ని స్వచ్ఛంద సంస్థలు ఉన్నాయి, ఎయిడ్స్ నియంత్రణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణపై వాటి పని తీరు, వివరాలను పర్యవేక్షించేందుకు వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ముందుగా జిల్లాలో ఎయిడ్స్ హెచ్.ఐ.వి. వ్యాధి పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, హై రిస్క్ ఉన్న వర్గాలలో పెళ్లికి ముందు తప్పనిసరిగా పరీక్షలు చేసుకునేలా చూడాలని అన్నారు.తల్లికి ఎయిడ్స్ వ్యాధి ఉన్నట్లు ముందుగానే తెలిస్తే బిడ్డకు వ్యాపించకుండా నిరోధించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో ప్రదర్శించేలా చిన్న చిన్న వీడియోలు, ఫోన్ మెసేజ్ తయారు చేయాలని అన్నారు. ప్రతి నెలా ఇటువంటి ఫోన్ మెసేజ్ వీడియోలను గ్రామ వాట్సప్ గ్రూపులలో ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు. సరైన చికిత్స తీసుకొనే విధంగా, వచ్చిన వ్యాధి ఇతరులకు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నమోదవుతున్న కేసుల నియంత్రణకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.హెచ్ఐవి ఎయిడ్స్ హెల్ప్ లైన్ 1097 పట్ల ప్రాచుర్యం కల్పించాలని ఆసుపత్రిలో రిసెప్షన్, మందుల షాపు, క్యాంటీన్ వంటి వివిధ ప్రదేశాలలో పాంప్లెట్ లను ఉంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలకు నిర్వహించే ఆరోగ్య సమావేశాల్లో ఎయిడ్స్ నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అన్నారు.ఎయిడ్స్ వ్యాప్తి నియంత్రణకు విస్తృత ప్రచారంతో, ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎయిడ్స్ వ్యాధి నిర్ధారణ తర్వాత బాధితులతో కాంటాక్ట్ ఉన్న వ్యక్తులకు కూడా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన మందులు రెగ్యులర్ గా అందించి వాడే విధంగా చూడాలన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు రెగ్యులర్ గా మందులు తీసుకోవాలని, వారిని ఎప్పటి కప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల మందులను సబ్ సెంటర్ల వద్ద అందుబాటులో పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, అడిషనల్ డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. పి. వెంకట రమణ, ఏ.ఆర్.టి. సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. పి. మోహన్ రావు, డేటా మేనేజర్ పి. శ్రీకాంత్, ఏ.పి.పి.ఏ., సి.ఎస్.సి. సి.ఎల్.హెచ్. లు, కౌన్సిలర్ లు, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 21 మే 2025

# దేశ సంపదను సంపన్న వర్గాలకు పంచుతున్న మోడీ

## –పెరుగుతున్న ఆర్థిక అసమానతలు

## –కార్మికుల పట్ల’ కక్ష సాధింపు వైఖరి,–అఖిలపక్ష రైతు కార్మిక సంఘాల ర్యాలీ





**ఖమ్మం సూర్య ప్రతినిధి :**
దేశ సంపదను సంపన్న వర్గాలకు ప్రత్యేకించి పెట్టుబడిదారులకు ప్రధాని మోడీ దోచిపెడుతున్నారని అఖిలపక్ష రైతు, కార్మిక సంఘాల నేతలు ఆరోపించారు. అటు కార్మికుల శ్రమ దోపిడీకి అవకాశం కల్పిస్తూ దేశానికి వెన్నుముకగా నిలిచిన రైతులను దెబ్బతీస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. మంగళవారం దేశ వ్యాప్త నిరసనలో భాగంగా పాత ధర్నాచౌక్ నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అంబేడ్కర్ సెంటర్లో జరిగిన సభలో వివిధ సంఘాల నేతలు మాట్లాడు తూ ఐదు శాతం జనాభా కలిగిన కార్పొరేట్ శక్తులు పెట్టుబడిదారుల చేతుల్లో 70 శాతం దేశ సంపద పోగుపడిందని 50 శాతం జనాభా కేవలం మూడు శాతం సంపద కలిగి ఉన్నారని ఆరోపించారు. ధనవ ంతులను మరింత ధనవంతులుగా చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయతి ్నస్తుందని పేదలను మరింత పేదలుగా చేసి వివక్షను పాటిస్తున్నారని ఆరోపించారు. కార్మిక కోడ్లను అమల్లోకి తీసుకు వచ్చి శ్రమిక జనులను బానిసలుగా మార్చే ప్రయత్నం జరుగుతుందని నాయకులు ఆరోపి ంచారు. పని గంటలు, కనీస వేతనాలు, సామాజిక, ఉద్యోగ భద్రత సంబంధించిన హక్కులు ప్రమాదంలో పడ్డాయని వారు తెలిపారు. యేటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చి దానిని అమలు చేయకుండా నిరుద్యోగ భారత్ మారుస్తున్నారని తెలిపారు. కార్పొరేట్లకు సంబంధించి 2.14 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం రైతుల గురించి కనీస ఆలోచన చేయడం లేదన్నారు. ఒక శాతం ఉన్న బడా కార్పొరేట్ల ఆదాయం 30 శాతం పెరిగితే దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రజల ఆదాయం 11 శాతం పడిపోయిందని వారు తెలిపారు. వ్యవసాయ రంగానికి కేటాయిం పులు కూడా తగ్గిపోతున్నాయని ధరల నియంత్రణలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కేరళ తరహా రుణ విమోచన చట్టాన్ని తీసుకు రావాలని రుణ మాఫీ విధా నాన్ని పూర్తిగా అమలు చేయాలని, విద్యుత్ రంగ ప్రైవేటీకరణ బిల్లును నిలిపివేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరు మారక పోతే మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడ తామని సార్వత్రి సమ్మె జరగాల్సి ఉండగా దేశ పరిస్థితుల దృష్ట్యా జూలై మాసానికి వాయిదా వేసినట్లు నాయకులు తెలిపారు. ప్రభుత్వం పేదలు, మధ్య తరగతి ప్రజలు, యువత గురించి ఆలోచన చేయాల్సి ఉంద న్నారు. ఎన్. నరేష్నాయుడు (ఐఎన్టియుసి), గాదె లక్ష్మి నారాయణ (ఏఐటియుసి), తుమ్మా విష్ణువర్ధన్ (సిఐటియు), జి. రామయ్య (టియుసిఐ), షేక్ సుభాని (ఐఎన్టిటియు) అధ్యక్ష వర్గంగా వ్యవహరి ంచగా ఏఐకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, ఐఎన్టియుసి అధ్యక్షులు కొత్తా సీతారాములు, ఏఐకెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు, ఏఐయుకెఎస్ నాయకులు మలీదు నాగేశ్వరరావు, బిఆర్టియు జిల్లా నాయకులు ఎండివై పాషా, ఏఐకెఎంఎస్ నాయకులు మందుల రాజేంద్రప్రసాద్ తదితరులు ప్రసంగించగా ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాలనేతలు పాల్వంచ కృష్ణ, భద్రం, శింగు నర్సింహారావు, బిజి క్లెమెంట్, తోట రామాంజనేయులు, సిహెచ్ సీతామహాలక్ష్మి, దొండపాటి రమేష్, పిట్టల మల్లయ్య, మోహన్రావు, కళ్యాణం వెంకటేశ్వరరావు, విక్రం, రమ్య, శ్రీనివాస్, సివై పుల్లయ్య, ఎ. అశోక్, రమేష్, లక్ష్మి నారాయణ, ఐ. వెంకన్న, మోహన్రావు, ఎం. లక్ష్మి నారాయణ, మిడికంటి వెంకట రెడ్డి, కూచిపూడి రవి, బాగం ప్రసాద్, మాదినేని రమేష్, బొంతు రాంబాబు, ఆవుల వెంకటేశ్వర్లు, బజ్జూరి వెంకట్రామిరెడ్డి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసులను సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కారించాలి ...

## సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఎస్సీ, ఎస్టీ కేసులను సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లు కమిటీ సభ్యులకు, పోలీస్ అధికారులకు సూచించారు. మంగళ వారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడ ుతూ, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమ లుచేయాలన్నారు. బాధి తులకు పరిహార పెంపుకు చర్యలు చేపట్టాల న్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువవికాసం లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టామన్నారు. పార్టీలకతీతంగా అర్హులకు పథకాల లబ్ధి అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. ఎస్సి, ఎస్టీ కేసులపై వెంట వెంటనే విచారణ జరిపి, తగుచర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో చర్చించిన విషయాలపై తగుచర్యల నివేదిక ఇవ్వాలన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సమావేశము నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పి, పరిష్కరించ వలసిన సమస్యలను తదుపరి సమావేశంలో లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సివిల్ రైట్స్ డే గురించి ప్రాథమికంగా సమావేశం జరిగే రెండు రోజుల ముందు అవగాహన కల్పించి ఎక్కువ సంఖ్యలో ప్రజలు సమావేశానికి వచ్చే విధంగా చూడాలన్నారు. రికార్డుల ప్రకారము ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 735 నమోదవగా, 29 కేసులు ఎఫ్ఐఆర్, 101 కేసులు ఛార్జ్ షీట్, 562 కేసులు జడ్జిమెంట్, మిగతా కేసులు విచారణ స్థాయిలో ఉన్నాయన్నారు. 713 కేసులకు పరిహారం మంజూరు అయిందని అన్నారు. ఇందులో 247 ఎస్టీ బాధితులు, 532 ఎస్సి బాధితులు, మొత్తంగా 779 మంది బాధితులకు 11 కోట్ల 16 లక్షల 68 వేల రూపాయల పరిహారం మంజూరు అయినట్లు తెలిపారు.తదుపరి సమావేశం మూడు నెలలకు నిర్వహించి సభ్యులందరూ విధిగా హాజరు అయ్యే విధంగా చూడాలని అన్నారు. సభ్యులు మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సి యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్సి సబ్ ప్లాన్ నిధులు మల్లింపు జరగకుండా చూడాల న్నారు. కార్పోరేట్ కళాశాల, పాఠశాలల్లో ప్రభుత్వం ద్వారా ఎస్సి, ఎస్టీ పిల్లలకు ఉచిత విద్యా పథకం పటిష్టంగా అమలుచేయాలని, కళాశాలలు, పాఠశాలలకు ఫీజు రిఅంబర్స్ మెంట్ సకాలంలో చెల్లించాలని అన్నారు. కులాంతర వివాహాలకు ప్రోత్సాహకాలను వెంటనే చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి నరేష్ కుమార్, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ఎన్. విజయలక్ష్మి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఆర్డీవోలు జి. నర్సింహారావు, ఎల్. రాజేందర్ గౌడ్, ఏ.సి.పి.లు ఎం. ఏ. రహమాన్, ఏ. రఘు, తిరుపతి రెడ్డి, కమిటీ సభ్యులు గుంతేటి వీరభద్రయ్య, జె. దాస్ మహరాజ్, తూరుగంటి అంజయ్య, కీసర రాంబాబు, అన్నం శ్రీనివాసరావు, మనికంటి వెంకట్, కలెక్టరేట్ సూపరిండెంట్ సిహెచ్. స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జీలుగు విత్తనాలను పంపిణి చేసిన ఎమ్మెల్యే మట్టా



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
మండల పరిధిలో కాకర్లపల్లి గ్రామం లో మంగళ వారం నాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో రైతన్న లకు “ జీలుగు “ విత్తనాలను సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పంపిణీ చేసినారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతీ ప్రభుత్వం అని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వం అని దేశం లో ఎక్కడ లేని విదంగా ఒక్క తెలంగాణ రాష్ట్ర %శ్రీ% లోనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రివర్యులు బట్టి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల , పొంగులేటి మరియు రాష్ట్ర మంత్రుల ఆధ్వర్యంలో రైతు సోదరులకు అద్భుతమైన పథకాలు అందిస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, అగ్రికల్చర్ ఏ డి,సొసైటీ అధ్యక్షులు శివరాం ప్రసాద్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, కిలారి వెంకటేశ్వరరావు, కంచర్ల రమేష్, పువళ్ళ ఉమా, బేతిని బాబు, దొడ్డా సత్యం, పొదిలి మరేశ్వరరావు, పొదిలి శ్రీను, సొసైటీ కూరపాటి నాని, ఏ ఓ, ఏ ఈ ఓ , ప్రభుత్వ అధికారులు,సొసైటీ డైరెక్టర్ లు మరియు సత్తుపల్లి మండలం, కాకర్లపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతు సోదరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రత్యేక డ్రైవ్ లో మున్సిపల్ కార్పొరేషన్ పారి శుద్ధ్య వాహనాలు కి మోక్షం




**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం ఏదులాపురం మున్సిపాలిటీ లో కొన్ని నెలలుగా నోచ ుకొని ట్రాక్టర్ ల, ఆటోల సర్వీసింగ్, రిపేరు లను ప్రత్యేక డ్రైవ్ గా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ట్రాక్టర్ లను, ఆటోలను సర్వీసింగ్, రిపేర్లు చేయించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం మున్సిపల్ కమీషనర్ శ్రీ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుంది.

# విద్యుత్ ప్రమాదంలో కాళ్ళు కోల్పోయిన బాధితుడికి ఆర్థిక సహాయం

## –:కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**
తిరుమలాయపాలెం మండలం, సుబ్లేడు గ్రామానికి చెందిన కూరపాటి. వెంకటరత్నం మిషన్ భగీరథ సంస్థలో కూలి పనులకు వెళ్లి విద్యుత్ షాక్ ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో తన రెండు కాళ్ళు పూర్తిగా కోల్పోయారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న వెంకటరత్నం ఇంటికి వెళ్ళి తన దీన పరిస్థితి గురించి తెలుసుకొని 25 కేజీల బియ్యం, రెండు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పరీక్ష ఫీజు కట్టడానికి డబ్బులు లేకా డిగ్రీ చదువుతున్న వెంకటరత్నం కుమారుడి చదువు ఆగిపోయింది అని తెలియజెయ్యడంతో వారి కుమారుడు చదువుకోవడానికి చేయూత అందిస్తానని వారికి భరోసా ఇచ్చారు.అలాగే వారి కుటుంబానికి ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా వారితో పాటు సుబ్లేడు మాజీ సర్పంచ్ భూక్యా వీరన్న,యలమంద,గంధసిర నర్సయ్య,నవీన్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 21 మే 2025

# ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ తరగతులు ప్రారంభం

## -ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి
## -బడిబాట నిర్వహిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించాలి, -ఎంఈఓ జూంకిలాల్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**





మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపా ధ్యాయిని, ఉపాధ్యాయులకు మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం 5 రోజుల వృత్యంతర శిక్షణా కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్ ప్రారంభించారు. శిక్షణా తరగతులను ఉద్దేశించి ఎంఈఓ జూంకిలాల్ మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచాలన్నారు. ప్రభుత్వం ఆశించిన విధంగా ఉన్నత విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించ డానికి ఉపాధ్యాయులు సంసిద్ధులై ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం విద్యార్థుల నమోదును చేపట్టాలని, ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ బడిబాట కార్యక్రమాన్ని కొనసాగిం చాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. వృత్యంతర శిక్షణా తరగతుల్లో కొత్త విషయాలను తెలుసుకుని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యా యులు కృషి చేయాలన్నారు.వివిధ విభాగాల్లో అనుభవం ఉన్న ఉపాధ్యా యులు శిక్షణనిచ్చారు. వృత్యంతర శిక్షణా కార్యక్రమానికి మండలంలోని 75 మంది ఉపాధ్యాయులకు 74 మంది హాజరయ్యారు.

# ఇల్లందు, టేకులపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ పదవుల మేళ

## - అధిక మొత్తంలో దరఖాస్తుల స్వీకరణ, - ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోరం, పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం, జిల్లా అబ్జర్వర్ ప్రమోద్ కుమార్

**ఇల్లందు సూర్య ( మేజర్ న్యూస్)-**





ఇల్లందు,టేకులపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఇల్లందు పట్టణ అధ్యక్ష పదవికి, అదేవిధంగా బి బ్లాక్ అధ్యక్ష పదవులకు ఆసక్తిగా ఉన్న ఆశావాహుల నుండి పార్టీ అధిష్టానవర్గ నాయకులు దరఖాస్తులను స్వీకరించారు. స్థానిక పాత బస్టాండ్ అయితా వారి ఫంక్షన్ హాల్లో మంగళవారం ఈ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పోడెం వీరయ్య, అదేవిధంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి, జిల్లా అబ్జర్వర్ ప్రమోద్ కుమార్ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీలో తొలి నుండి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే పదవులు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమాలు పార్టీ బలోపేతానికి నాంది పలుకుతుందన్నారు. ప్రజాసేవ పరమార్థంగా భావిస్తున్న పార్టీ కార్యకర్తలు పదవుల కోసం తాము పెట్టుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులకే పదవులను కేటాయిస్తామని వారన్నారు. పదవుల పంపిణీ విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకొని నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరగకుండా చూస్తామని అన్నారు. అంతేకాకుండా ఆయా మండలాల్లో సీనియర్ కార్యకర్తల అభిప్రాయాలను కూడా సేకరించవలసి వస్తుందని అన్నారు. ఇల్లందు, టేకులపల్లి మండల అధ్యక్షులతో పాటు ఇల్లందు పట్టణ అధ్యక్ష పదవిని, అదేవిధంగా బీ బ్లాక్ అధ్యక్ష పదవిని కూడా భర్తీ చేయడం జరుగుతుందన్నారు.

# సింగరేణిలో నూతన బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

## ౧- ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక సింగరేణి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు సింగరేణి జే.వి.ఆర్ ఓసీ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సింగరేణి ఉద్యోగుల నూతనంగా బదిలీ విధానాలపై వచ్చిన సర్కులర్ను వెంటనే రద్దు చేయాలని సత్తుపల్లి ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ డిమాండ్ చేశారు.సింగరేణి కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా , కార్మికులను మానసిక వేదనకు గురి చేస్తున్న నూతన బదిలీ విధానాన్ని యాజమాన్యం వెంటనే రద్దు చేయాలని ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ , రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం కు సర్కులర్ ను వెంటనే రద్దు చేయాలని వినతి పత్రం సమర్పించారు అని తెలియజేశారు. సింగరేణి యాజమాన్యం ఇటీవల విడుదల చేసిన బదిలీ నిబంధనల ఉత్తర్వులు పూర్తిగా కార్మికుల అభ్యున్నతికి వ్యతిరేకంగా ఉందని ఇలాంటి ఉత్తర్వులపై ఉద్యోగులు తీవ్ర అభ్యంతర వ్యక్తం చేస్తున్నారన్నారు. సింగరేణిలో ఉద్యోగి బదిలీ కోసం కనీసం 3 సంవత్సరాల సేవా అవసరమన్న నిబంధన , ఉద్యోగ జీవితంలో కేవలం రెండుసార్లు మాత్రమే రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్ కు అవకాశం ఇవ్వడం , మ్యూచువల్ ట్రాన్స్ఫర్ కు నిబంధనలు ఇతర అంశాలపై కార్మిక వర్గం ఆవేదన వ్యక్తం చేస్తున్నాను తెలియజేశారు. 136 సంవత్సరాల చరిత్రగా ఉన్నటువంటి సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఉద్యోగుల బదిలీలపై ఇటీవల విడుదల చేసిన సర్కులర్ లో నిబంధనలు కఠినంగా ఉన్నాయన్నారు. ఈ విధానాలు ఉద్యోగుల్లో తీవ్రమైన మానసిక ఒత్తిడిని కలిగిస్తున్నాయన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం , సంస్థ అభ్యున్నతి కోసం , సంస్థను లాభాల బాట దిశలో నడిపించే కార్మిక వర్గం కోసం ఐఎన్టీయూసీ యూనియన్ ఎల్లప్పుడు కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు. సింగరేణి యాజమాన్యం వెంటనే ఉద్యోగుల బదిలీలపై ఇటీవల వచ్చినటువంటి సర్క్యులర్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి కేంద్ర కమిటీ నాయకులు రావి నాగేశ్వరరావు , బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ నాగ ప్రకాష్ , బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సీతారామరాజు , రామారావు ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ ఓసి , బాలాజీ ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి , నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి , జే.వి.ఆర్ ఓసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్ , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐ.వి.రెడ్డి , నాయకులు మురళి , తిరుమల రావు , సందీప్ , దాసరి శ్రీనివాస్ , రషీద్ , కిషన్ రావు , కొమరయ్య మురళి ,బాలకృష్ణ , మురళి , కిషన్ రావు , పొట్టి కిరణ్ , మున్వర్ ఖాన్ , శ్రీధర్ , రమేష్ , చెరుకు రాజు , నరేందర్ , గాలి వెంకటేశ్వర్లు , మోసిన్ , చాంద్ , కాజా , కొమురయ్య , సదానందం , హరికుమార్ , తిరుపతి ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు

## -ఒకరికి తీవ్ర గాయాలు, -108లో కొత్తగూడెం ఆసుపత్రికి తరలింపు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**





మండల పరిధిలోని వినోభనగర్ గ్రామ సమీపం వద్ద మంగళవారం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో ములకలపల్లి మండలం పూసుగూడెం గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే ద్విచక్ర వాహనదారుడికి గాయాల య్యాయి.ప్రమాద ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయాలైన ప్రవీణ్ ను 108 అంబులెన్స్ ద్వారా కొత్తగూడెం ఆస్పత్రికి తరలించారు.ప్రమాదంలో కారు,ద్విచక్ర వాహనం ధ్వంసం అయ్యాయి.వాటిని జూలూరుపాడు పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన తహశీల్దార్..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**



మండల కేంద్రంలోని ప్రముఖ శైవా క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖా ర్జున స్వామి ఆలయాన్ని నూతనంగా బాధ్య తలు స్వీకరించిన అన్నపురెడ్డిపల్లి తహశీల్దార్ జి పుల్లారావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ఇంచార్జ్ మేనేజర్ పాకల వెంకటరమణ స్వామివారి శేష వస్త్రాలను ఆయనకు కప్పి ఘనంగా సన్మానించారు.

# ఆంధ్ర టు తెలంగాణ ఇసుక అక్రమ రవాణా

## - ఇసుక లారీని పట్టుకున్న వియ్యం బంజర పోలీసులు.

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





ఇసుక అక్రమ రవాణాపై వియ్యం బంజర పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. పెనుబల్లి మండలం ఆంధ్ర సరిహద్దు ప్రాంతం కావడంతో ఆంధ్ర నుండి ఇసుక అక్రమ రవాణా పక్కా సమాచారంతో ఎస్ ఐ కే వెంకటేశ్ తన సిబ్బందితో ఇసుకను తరలిస్తున్న లారీని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనుమతులు లేకుండా ఆంధ్ర నుండి ఇసుకను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సరిహద్దు ప్రాంతాలలో చెక్పోస్టులతో నిఘా ఏర్పాటు చేశామని ఆయన కొందరు అక్రమార్కులు దొంగ మార్గాలు చూసుకుంటున్నారని అటువంటి మార్గాలపై కూడా గట్టి నిఘాలు ఏర్పాటు చేశామని ఎస్సై వెంకటేష్ తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు సహకరించిన, ఇసుకను తరలించిన వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్ కి పంపడం జరుగుతుందని హెచ్చరించారు.

# అధికార పార్టీ గుండాల నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

## -అధికార మతంతో ఊగుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు.

## -బహిరంగంగా చంపుతామని బెదిరిస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**

అధికార మదంతో కాంగ్రెస్ కార్యకర్తలు బెదిరింపులకు పాల్పడుతున్నారని చింతకాని మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య విమర్శించారు. మంగళవారం చింతకాని మండల కేంద్రంలోని జలగబోయిన కృష్ణ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ. బిఆర్ఎస్ కార్యకర్త ఎస్సీ సెల్ అధ్యక్షుడు దర్శి బాలకృష్ణ ని కాంగ్రెస్ యూత్ నాయకుడు కంచుమర్తి రామకృష్ణ (ఆర్. కె)అధికారం మదంతో మద్యం సేవించి ఫోన్ చేసి బూతులు తిడుతూ అధికార పార్టీకి వ్యతిరేకంగా పోస్టులు పెడితే నా కొడకా చంపుతా అని బహిరంగంగా బూతులు తిడుతూ చంపుతామని బెదిరిస్తున్న కాంగ్రెస్ గుండాల నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి సూచించారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని భవిష్యత్తు రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకుంటారని



హెచ్చరించారు. టీఆర్ఎస్ కార్యకర్తలను టార్గెట్ చేసి మాట్లాడితే చూస్తూ కూర్చోమనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు మాజీ ఎంపీపీ గురిజాల హనుమంతరావు మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు మంకేన రమేష్ మరియు నాయకులు, పూర్ణయ్య కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో జాబ్ మేళా గురించి సమావేశం నిర్వహించిన

## :- ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్

**వైరా సూర్యమేజర్ న్యూస్::-**

మండల ఎంపిడిఓ లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో, పోలీస్ శాఖ వారితో మరియు మెప్మ, ఐకెపి వారితో సమావేశం నిర్వహించిన శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్. వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మంగళవారం వైరా నియోజకవర్గ ఐదు మండలాల ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించిన శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిరుద్యోగి యువతీ యువకులకు మంచి అవకాశాలను కల్పించడానికి ఉద్యోగ కల్పన నియోజకవర్గంలో జరగాలని తద్వారా వారికి మంచి ఉజ్వల భవిష్యత్తును అందించిన వారం అవుతామని సింగరేణి కాలరీస్ వారి సహకారంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గారి సారధ్యంలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులైన నా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జాబ్ మేళాను నిర్వహించదలచిన ప్రతి ఒక్క నిరుద్యోగి సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్థాయిలో మీ మీ గ్రామ పంచాయతీలలో కార్యదర్శులు ఎక్కువగా దీన్ని ప్రచారం చేసి యువత ఉద్యోగ దిశగా ప్రయాణం చేసే విధంగా ప్రచారం చేసి తేదీ 24 5 2025న శనివారం రోజు నిర్వహించే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని వైరా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో భారీ ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు



నిరుద్యోగ యువతి యువకులు ఒక సదా అవకాశాన్ని పరిపుష్టిగా ఉపయోగించుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ముందుగా గ్రామ లెవల్లో ఈ యొక్క మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత యువకులకు తెలియజేయాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ కార్యదర్శులదేనని స్పష్టంగా తెలియజేసి గ్రామాల్లోని ఇక్కడున్న పోస్టర్స్ ప్రజలకు చేరవేసి రేపు వైరాలో జరగబోయే మెగా జాబ్ మేళాలో పాల్గొనవలసిందిగా మీరందరూ మొదలైజేషన్ చేయాలని వారందరికీ వివరించినారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు, ఐదు మండలాల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వడ్డే నారాయణరావు, స్వర్ణ నరేందర్, తలారి చంద్ర ప్రకాష్, మంగీలాల్ నాయక్, వైరా ఏసిపి రెహమాన్, మున్సిపల్ కమిషనర్ చింత వేణు, సిఐ సాగర్, వైరా ఎస్ఐ రామారావు, కొణిజర్ల ఎస్ఐ సూరజ్, జూలూరుపాడు ఎస్ఐ గుగులోత్ రవి, ఏన్కూర్ ఎస్ఐ రఫీ, ఐదు మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్న.

# ప్రజాసమస్యల పరిష్కారానికే పదవులని నిరూపించిన నేత సుందయ్య

## -చీమలపాడులో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

**సింగరేణి సూర్యమేజర్ న్యూస్::-**



సింగరేణి(కారేపల్లి మే20)పదవులు ప్రజా సమస్యల పరిష్కారానికే అని నిరూపించిన మహనేత పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర అన్నారు. సోమవారం రాత్రి చీమలపాడులో సుందరయ్య వర్ధంతి ని నిర్వహించారు. ఈసందర్బంగా వల్లెబోయిన కొండలరావు అధ్యక్షతన జరిగిన సభలో నరేంద్ర మాట్లాడుతూ చట్టసభలలో ప్రజల కోసం ఎలా పని చేయాలో నిరూపిం చారన్నారు. నిరాడంబరత, సిద్ధాంత స్వచ్ఛతకు, మానవ విలువలకు నిలువెత్తు రూపం గా పుచ్చలపల్లి సుందరయ్య నిలిచారన్నారు. కులమత ప్రాంతీయతత్వం లేకుండా మార్క్సిస్టు సిద్ధాంతాన్ని భారతదేశంలో అన్వయించి మార్గనిర్దేశం చేశారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంకు అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా పోరాటాలు నిర్మించడమే నేటి కమ్యూనిస్టులు కర్తవ్యమన్నారు. ఈసందర్బంగా పార్టీ పతాకాన్ని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎర్రిపోతు భద్రయ్య ఎగురవేశారు. ఈకార్యక్రమంలో యనమనగండ్ల రవి బాబు, అజ్మీర శోభన్ బాబు, ధరావత్ వినోద్, శేరు వెంకటేశ్వర్లు, రాచబంటి పుల్లయ్య,మన్నెం బ్రహ్మయ్య, భూక్య శీను,షేక్ చిన్న సైదులు, మాలోత్ హనుమ,భారత లక్ష్మి,బానోత్ బావ్ సింగ్,ధరావత్ రవి,భూక్య కళ్ష, కొండం వెంకటేశ్వర్లు,మాలోతు రామకోటి, మోతి తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరిక....

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**



మండల పరిధిలోని కోమట్లగూడెం గ్రామంలోని గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.. తడికమళ్ళ రమేష్ నివాసంలో... గ్రామానికి చెందిన 13 కుటుంబాలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి కండవాక ప్పిన చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడు తూ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేస్తున్న అభివృద్ధిని చూసి స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి రావడం చాలా సంతోషమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో... జోన్ ఇన్చార్జిలు కూరపాటి కిషోర్,సట్టు వెంకటేశ్వర్లు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వనం చిన్నప్ప,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆవులూరి వెంకటరామిరెడ్డి,మండల ఎస్సీ సెల్ మండల కార్యదర్శి తడికమళ్ళ రమేష్,లక్కిరెడ్డి బాబుల్ రెడ్డి,రాయల శ్రీనివాసరావుయూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడికమళ్ళ మహేష్, ఏర్పుల శ్రీనివాసరావు, ఎక్కిరాల రాజ శేఖర్,ఎక్కిరాల విద్యాసాగర్,బలవంతపు రాజు,సురెపల్లి రమేష్,కొరివి జీవరత్నం, తడికమళ్ళ సత్యవతి, విజయ,కవిత స్వరూప రాణి, తదితరులు పాల్గొన్నారు.

# శెట్టి మనోహర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం......

**చింతకాని:సూర్య మేజర్ న్యూస్:-**



మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురైన కుటుంబానికి శెట్టి మనోహర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయాన్ని ప్రకటించి మరొకసారి దాతృత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే రామకృష్ణాపురం గ్రామానికి చెందిన పోలిశెట్టి రాధా భార్య గత కొంతకాలంగా క అనారోగ్యానికి గురై బాధపడుతుంది. బాధపడుతున్న యువతికిశెట్టి మనోహర్ కుమారులు శ్రీకాంత్, సతీష్ స్నేహితుల ఆనంద్ నవీన్, దివాకర్, శ్రీను మురళి, హర్ష, లక్కి , సాయి రాకేష్ తో కలిసి అండగా నిలిచారు..... దేవాలయానికి ధ్వజస్తంభం వితరణ........ రామకృష్ణాపురం గ్రామంలో సోమవారం జరిగిన బాలాంజనేయ స్వామి ధ్వజస్తంభ వేడుకల్లో పాల్గొని ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనకు రెండు లక్షల రూపాయలు భారీ విరాళాన్ని ఇచ్చిన శ్రీకాంత్ సతీష్, ఈ విషయం తెలుసుకొని మంగళవారం బాధిత కుటుంబ ఇంటికి వెళ్లి 30 వేల రూపాయలు అందించారు. వీలైనంత త్వరగా భవిష్యత్తులో కూడా తమవంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శెట్టి సురేష్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిన్నెల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కన్నెబోయిన కుటుంబరావు, గ్రామస్తులు శెట్టి మోహన్ రావు, కొలిపాక వీరబాబు, సకినాల అంజయ్య సీనియర్ జర్నలిస్టు గండారపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సి బి ఎఫ్. ఫౌండేషన్ ద్వారా ఆపన్న హస్తం

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్**



మంగళవారం ఖమ్మం (జిల్లా)" తిరుమలాయపాలెం (మం)" కొక్కిరేణి అనే గ్రామంలో చేగువేరా భూపతి ఫౌండేషన్ ( సి బి ఎఫ్ ) చైర్మన్ జి. చంద్రశేఖర్ ద్వారా ఈరోజు ఆకలితో అలమటిస్తున్న 11వ ంది నిరుపేద కుటుంబాలకు రెండు నెలలకు సరిపడా బియ్యంతో పాటు నిత్యవసర వస్తువులు అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి తిరుమలయపాలెం మండల ఎంపీడీవో శిలార్ సాహెబ్ , ఎస్ఐ జగదీష్ , జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ , గ్రామ సెక్రటరీ భావ్య ఆధ్వర్యాలో 11 కుటుంబాలకు శ్రేష్టమైన బియ్యం తో పాటు నిత్యవసర వస్తువులు అందించడం జరిగింది.. ఇప్పటి వరకు ఇలాంటి నిరుపేదలను ఇప్పటివరకు 690 కుటుంబాలకు సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమములో సీబీఫ్ బృందం ఘంటా భీమయ్య, మాచర్ల కొండల రావు, కనకం ఆది, సప్పిడి నాని, సింగర్ కొమ్ము రమేష్, కొండ సందీప్, గోపోజు సుధాకర్, H హరిత శ్రీ, k అరుణ, ఆ గ్రామస్తులు ex సర్పంచ్ గంట నిర్మల కృష్ణ , గంట రవి, గుగ్గిళ్ళ భూపతి రావు, గుగ్గిళ్ళ అశోక్ తదితరులు పాల్గొన్నారు

## టిడిపి చింతకాని మండల అధ్యక్షుడిగా తేలుకుంట్ల శ్రీనివాస్.......

చింతకాని సూర్య మేజర్ న్యూస్:-



చింతకాని మండల తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం మంగళవారం సాయంత్రం చింతకాని మండల పార్టీ కార్యాలయంలో నున్న తాజుద్దీన్ అధ్యక్షతన జరిగినది. సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శుల కమిటీల పరిచయ కార్యక్రమం అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అరహా కమిటీ కన్వీనర్ శ్రీ వాసిరెడ్డి రామనాథం మధిర నియోజకవర్గ గ్రామ మండల కమిటీల పరిశీలకులు గుత్తా సీతయ్య బోనకల్ మండలం కమిటీ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చింతకాని మండల సీనియర్ నాయకులు నమ్మక గోపాలరావు పెంట్యాల రామారావు మల్లెల సత్యనారాయణ మల్లెల వెంకటేశ్వర్లు గంటా సత్యనారాయణ కూచిపూడి సుధాకర్ లగడపాటి నాగేశ్వరరావు వారితోపాటు 16 గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. అనంతరం మండల టిడిపి అధ్యక్షులుగా తేలుకుంట్ల శ్రీనివాసరావు ఉపాధ్యక్షులుగా నన్నక రామారావు ప్రధాన కార్యదర్శిగా దారగాని రామారావు కార్యనిర్వాక కార్యదర్శిగా ఎస్కే అమీన్ సాహెబ్ ఎన్నికయ్యారు వీరికి నియామక పత్రాన్ని డాక్టర్ రామనాథం గుత్తా సీతయ్య అందించారు.

## ఉపాధ్యాయుల శిక్షణకు హాజరు తప్పని సరి

**-శిక్షణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు**

**-జిల్లాలో 2,500 మంది ఉపాధ్యాయలకు శిక్షణ**

**-జిల్లా విద్యాశాఖాధికారి సామినేని సత్యనారాయణ**

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్





ఉపాధ్యాయుల కు నిర్వహిస్తున్న శిక్షణ కు ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరు కావా లని జిల్లా విద్యాశాఖాధికారి సామినేని సత్యనారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను మంగళ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఐదు రోజుల పాటు నిర్వహించే ఉపాధ్యాయుల శిక్షణ కు ఖచ్చితంగా హాజరు కావాల్సిందేనని అన్నారు. శిక్షణ పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని...వివరణ సంతృప్తికరంగా లేకుంటే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా 2,500 మంది ఉపాద్యాయులకు ఐదు రోజుల పాటు వివిధ అంశాల పై శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు శిక్షణలో పలు అంశాలను వివరిస్తున్నట్టు పేర్కొన్నారు. పిల్లల్లో సబ్జెక్టుల్లో మేలుకోలు అర్థమయ్యే రీతిలో బోధించాలని సూచించారు. చదువు కంటే ముందు వినయం విధేయుత క్రమశిక్షణను విద్యార్థులకు నేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచేలా ఉపాధ్యాయులు కార్యచరణను రూపొందించు కోవాలని సూచించారు. ఉపాధ్యాయులు సమిష్టిగా టీం వర్క్ చేసుకుని విజన్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. బడిబాటలో విద్యార్థులను చేపించేందుకు ముందుగా తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల ను బలోపేతుడు చేసేందుకు శిక్షణ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు, రీచోర్ పర్సన్ ఇటిక్యాల సురేష్,వివిధ ఉపాధ్యాయుల సంఘాల ప్రతినిధులు ఈ వెంగళరావు,టి గురవయ్య,కే గోవిందరావు,మేర్ర వీరబాబు,కల్పన పాల్గొన్నారు.

## తిరంగ్ యాత్రను అడ్డుకునేందుకు ప్రయత్నించినవారిపై దేశం ద్రోహం కేసు నమోదు చేయాలి

**-జాతీయవాదం పట్ల చిన్నచూపు తగదు**

**-శాంతి భద్రతలకు బీజెపి కట్టుబడి ఉంటుంది**

**-శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల వైఫల్యం**

**- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన సందర్భంగా ప్రాణాలకు తెగించి, ధైర్య సాహసాలను ప్రదర్శించిన ఆర్మీ జవాన్లు, ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్రమోడీలను కీర్తిస్తూ ఖమ్మం నగరంలో తిరంగ్ యాత్రను నిర్వహిస్తుంటే ఇద్దరు ముస్లిం యువకులు ర్యాలీని విచ్ఛిన్నం చేసే దిశగా దాడులకు పాల్పడటం హేయమైన చర్య అని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. జవాన్లను కీర్తిస్తూ దేశాభిమానాన్ని చాటుకుంటున్న జాతీయవాదులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, వారిపై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలని ఆయన కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలో బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో తిరంగ్ యాత్ర సందర్భంగా జరిగిన ఘటన గురించి ఆయన పలు విషయాలను వెల్లడించారు. సోమవారం నగరంలోని ట్యాంక్‌బండ్ నుండి సర్దార్ వల్లబాయ్‌పటేల్ స్టేడియం వరకు జాతీయ వాదుల నేతృత్వంలో నిర్వహించిన తిరంగ్ యాత్ర విజయవంతంగా సాగిందని, అందులో భాగంగా ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద ఇద్దరు అన్యమతస్తులు ర్యాలీని అడ్డు కునేందుకు ప్రయత్నించడంతో పోలీసులతో వాగ్వివాదం జరిగిందని అన్నారు. ఆ వాగ్వివాదాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన జాతీయవాదు లపై దుర్భషలాడటంతో పోలీసులు ఇద్దరు యువకులను పోలీసు స్టేషన్‌కి తరలించారని, అయితే ఇరువురు యువకులు కాస్తా 200 మందికి సమాచారం ఇచ్చి మత విద్వేషానికి కారణమయ్యారని ఆరోపించారు. ఈ క్రమంలో బిజెపి లీగల్ అడ్వయిజర్ వెంకట్ గుప్తా తమతోపాటు పోలీస్ స్టేషన్‌కు కేసు పెట్టే నిమిత్తం వచ్చి, తన కుటుంబ సభ్యులను ఇంటికి పంపేందుకు బయటకు వెళ్లగా సుమారు 200 మంది మూకుమ్మడిగా దాడి చేశారని, ఈ సంఘటన పోలీసుల సమక్షంలోనే జరగడంతో ఖంగుతిన్న పోలీసులు లాఠీ చార్జి నిర్వహించారని తెలిపారు. దేశ ప్రతిష్టను కీర్తించేలా జవాన్లు వీరోచిత పోరాటం చేస్తే దానికి మద్దతు తెలపాల్సిన భారతీయులు ఇలా మత విద్వేశాలను రెచ్చగొట్టడం బాధాకరమని, జాతీయవాదం పట్ల, భారత ఆర్మీ పట్ల ఇలా చిన్నచూపు తగదని హితవుపలికారు. ఇలా మత విద్వేశాలు రెచ్చగొట్టుకుంటే దాడులకు దిగడమే సరైన మార్గం అనుకుంటే జాతీయవాదులు ఒకొక్కరు ఒక ఆర్మీ జవాన్‌లా వ్యవహరిస్తారని, కానీ శాంతి భద్రతలు, ఒపిక అనేది ప్రతి ఒక్కరికీ ఉండాలి అనేదే భారత సిద్దాంతమన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు బిజెపి కట్టుబడి ఉంటుందని, వాటిని విచ్ఛిన్నం చేయాలని చూస్తే చూస్తూ ఊర్కోబోమని హెచ్చరించారు. అనంతరం పార్టీ పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నున్నా రవికుమార్ మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా ర్యాలీని అడ్డుకునేందుకు ప్రయత్నించి, భారతదేశంలో ఉండి, హిందుస్తాన్ ముజ్దాబాద్.. పాకిస్తాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేసిన వారిపై దేశద్రోహం కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో పోలీసుల వైఫల్యం కొట్టొచ్చినట్టు కనబడుతుందని విమర్శించారు. ఇద్దరు వ్యక్తులు అనాలోచిత శ్కెలి వలన మతాల మధ్య చిచ్చు ఏర్పడే పరిస్థితి ఏర్పడిరదని, భవిష్యత్తులో ఇలాంటి కార్యకలాపాలు జరగకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవీ.రమేష్, సన్నే ఉదయ్ ప్రతాప్, అల్లిక అంజయ్య, నంబూరి రామలింగేశ్వరరావు, రవి రాథోడ్, బెనర్జీ, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, దనియాకుల వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-



నకిలీ విత్తనాలు అమ్మిన వారి పై కఠిన చర్యలు ఉంటాయని కూసుమంచి డివిజన్ సహా వ్యవసాయ సంచాలకులు సరిత అన్నారు. తిరుమలయ పాలెం మండల ఎరువులు పురుగుమందులు విత్తనాల డీలర్ల సమావేశం నిర్వహించినారు ఇట్టి సమావేశంలో మాట్లాడుతూ రాబోయే వర్షాకాల సీజన్ కి రైతులు పత్తి, మిర్చి పంట సాగు కోసం విత్తనాలు కొనుగోలు చేయుటకు రైతులు మండలంలోని గుర్తింపు పొందిన డీలర్ వద్దనే కొనుగోలు చేయాలని, నకిలీ డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేస్తే పంటకు సరైన దిగుబడి రాక తీవ్రంగా నష్టం ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే ముందు జాగ్రత్త తీసుకోవాలని, నకిలీ విత్తనాలను అరికట్టడంలో వ్యవసాయ శాఖ పోలీస్ సమన్వయంతో పని చేస్తుందని అన్నారు. రైతులకు విత్తనాల పై ఏమైనా అనుమానాలు ఉంటే వ్యవసాయ శాఖ అధికారుల్ని సంప్రదించి వారి సలహా తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాల ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు తెలియపరచాలని ఆమె కోరారు. విత్తన డీలర్లు అధికృత కంపెనీల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి వారి నుండి ఓ ఫారములు ఫారం సి మరియు జీవోటి సర్టిఫికెట్లను తీసుకొని ఓపారాలను లైసెన్స్ నందు ఇంక్లూడ్ చేసుకోవాల్సిందిగా చెప్పినారు మరియు రైతులకు విత్తనాలు అమ్మినప్పుడు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని వాటి మీద రైతు మరియు డీలర్స్ సంతకం పెట్టాలని చెప్పినారు ఓ ఫారాలు లేని విత్తనాలు అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆదేశించినారు మరియు నేమ్ బోర్డు స్టాక్ బోర్డు ప్రైస్ బోర్డు తప్పనిసరిగా మెయింటైన్ చేయాలన్నారు పత్తి విత్తనాలు అమ్మినప్పుడు రైతుల వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు మరియు ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్ నందు సేల్స్ రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ నారెడ్డి సీతారామరెడ్డి పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించిన ఆర్థిక సహాయం ను అందించారు. మండలం లోని వివిధ గ్రామాలలో మొత్తం 10 మంది ఇటీవల మృతి చెందారు. ఒక్కొక్క కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ... మంత్రి శ్రీనివాసరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారని తెలిపారు. ఆ కుటుంబాలకు అండగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు,జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు,రాయపూడి నవీన్,హనుమంతరావు, నల్లాని మల్లిఖారుజ్రావు, యం.వెంకన్న,కడియాల నరేష్, ఖాజామియా ,ముతయ్య, మారగాని అంజయ్య యడవలి సెదులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ నెలలో మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీకి ఏర్పాట్లు

**-జిల్లాలో 4.11 లక్షల కార్డులకు... 21 వేల మెట్రిక్ టన్నుల బియ్యం,-స్టాక్ దించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో అధికారులు బీజీ,-జిల్లా వ్యాప్తంగా మూలుగుతున్న 1,000 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



వర్షాకాలంలో వరదలు..ప్రకృతి విపత్తులను దృష్టిలో ఉంచుకుని...మూడు నెలలకు అందించే సన్న బియ్యం ను జూన్ లో అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.కేంద్ర ప్రభు త్వం ఇప్పటికే రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసిం ది.ఈ మేరకు జిల్లా పౌరసరఫరాల శాఖ అధి కారులు తగిన ఏర్పాట్లు చేపడుతున్నారు. ఇందుకు సంబంధించిన వివ రాల పై అధికా రులు క్షేత్ర స్థాయిలో ఆరా తీస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్ని రేషన్కార్డులు ఉన్నాయి. నెలకు ఎంత అవసరం ... మూడు నెలలకు ఎన్ని బియ్యం అవసరం....మే నెలలో పంపిణీ చేసిన తరువాత ఇంకా ఎంత స్టాకు ఉంటుంది అనే విషయాల పె వివరాలు సేకరిస్తున్నారు. స్టేజి 1, స్టేజి 2 గోధుమల్లో నిల్వాలపై ప్రత్యేక దృష్టి సారించారు. వీటి ఆధారంగానే జూన్ జూలై ఆగస్టు నెలలకు సంబంధించిన దేశం కోటాను ఊర్లోనే పంపిణీ చేశాల ప్రణాళిక తయారు చేస్తున్నారు. ములుగుతున్న దొడ్డిబియ్యం మొన్నటి వరకు పంపిణీ చేసిన ఒక్కసారిగా నిలిపివేయ డంతో ఎక్కడ స్టాక్ అక్కడే విడిచిపోయింది. జిల్లాలోని వివిధ రేషన్ దుకాణాలలో 1000 మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం రేషన్ దుకాణాల్లో మండల ములుగుతున్నాయి. వీటి వారం ఎప్పుడు తప్పించుకోవాలని ఇటు డీలర్లు అటు సివిల్ సప్లై అధికారులు వేచి చూస్తున్నారు. కానీ వీటికి మోక్షం కలగడం లేదు... స్టాకు వలన వివిధ రకాల పురుగులు వస్తుండడంతో అనాఆరోగ్యం కు గురవుతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా దొడ్డు రకం బియ్యం తరలించేందుకు జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. పెద్ద మొత్తంలో బియ్యమును నిలువ చేసేందుకు అధికారులు ప్రతినిమయం ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నైపద్యంలో డిమాండ్ బాగా పెరిగింది.



మండల లెవెల్ స్టార్ట్ పాయింటు ఒక నెలకు సంబంధించిన బియ్యం నిల్వ సామర్థ్యం మాత్రమే ఉంది. మూడు నెలల బియ్యం స్టార్ట్ పెట్టేందుకు అవసరమైతే ప్రైవేట్ గొడవలు నిల్వ చేస్తున్నారు. ప్రైవేటు గొడవల్లో నిల్వ ఉంచుటమా... లేక వచ్చిన లారీలను దుకాణాలకు పంపించడం అనేది ఆలోచిస్తున్నారు. చాలావరకు రేషన్ దుకాణాలలో స్థలం తక్కువగా ఉంది. ఒక నెల బియ్యం మాత్రమే పట్టేలా గదులు ఉండటంతో డీలర్ల కూడా ఆందోళన చెందుతున్నారు. దీంతో దుకాణాల వద్ద మార్గాలను వెతుకుతున్నారు.మూలుగుతున్న దొడ్డి బియ్యం... మొన్న టి వరకు పంపిణీ చేసినట్టు దొడ్డు రకం బియ్యం...ను ఒక్కసారిగా వేయడంతో ఎక్కడ స్టాకు అక్కడే నిలిచిపోయింది. జిల్లాలోని వివిధప్రాం తాలకు బియ్యం పంపిణీకి చర్యలు తీసుకుంటున్నాం...¬ s.చందన్ కుమార్,డీఎస్ఓ ఖమ్మం. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యంను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటు న్నాం.జిల్లాకు సరిపడా సన్నబియ్యం సిద్ధంగా ఉంచాం.మండల లెవెల్ స్టార్ట్ పాయింట్స్, దుకాణాలలో ఎంత సరుకు ఉంది...మిగతా ఎంతో మేర సరఫరా చేయాలని అనే విషయాలపై జాబితాను తయారు చేస్తున్నాం.దొడ్డు బియ్యం ను తరలించేందుకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చేస్తాం. విషయమును వారి దృష్టికి తీసుకెళ్తాం.ఆదేశాలు రాగానే తరలించే పనులు చేపడతాం.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటాలి

**-సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భాను ప్రసాద్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ సత్తా చాటాలి అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని మంగాపురం తండా లో మంగళవారం భూక్యా రాములు అద్యక్షతన గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాబోవు స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలిచిన, ఓడినా...ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు.ప్రజల పక్షాన పోరాడేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని అన్నారు.రాష్ట్రంలో సీపీఐ పార్టీ తో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరచకపోతే పోరాటం తప్పదని హెచ్చరించారు.అనంతరం శాఖ ను ఏర్పాటు చేసుకున్నారు.గ్రామ శాఖ కార్యదర్శి గా గుగులోతు వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి గా భూక్యా అంజయ్య ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో రైతు సంఘం మండల కార్యదర్శి పాల్తియ శ్రీనివాస్ రావు, కాంతారావు,ధన్ సింగ్, కోటేశ్వరరావు,హట్య పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నైజామోన్ని తరిమిన నెత్తుటి నేల కుర్నవల్లి..!

**-సాయుధ పోరాటంలో రక్తం చిందించిన చరిత్ర కుర్నవల్లిది, సుందరయ్య వర్ధంతి సభలో “కళ్యాణం”**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించబడ్డ పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం అని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్యాణం వెంకటేశ్వర రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో జరిగిన పుచ్చలపల్లి సుందరయ్య 4వ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రపంచమంతా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు జరుపుకుంటూ ఉంటే,తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోతోన్న సమయమదని అన్నారు. తెలంగాణ గ్రామాలలో రజాకార్ల దాష్టీకాలకు అంతులేకుండా పోవడమే కాకుండా మహిళల మాన,ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిన తరుణంలో తెలంగాణ సాయుధ పోరాటం రజాకార్లకు వ్యతిరేకంగా తెర మీదకు వచ్చిందని అన్నారు.నిజాం తాబేదార్లుగా జాగీర్దార్లు,జమీందార్లు, దొరలు, దేశ్ముఖ్లు,భూస్వాములు విచ్చలవిడిగా దోపిడీ, దౌర్జన్యాలకు పాల్పడుతుంటే ప్రశ్నించడం గానీ,ఎదిరించే శక్తి లేని ప్రజలు,కష్టాలను భరిస్తూ, వెట్టి చాకిరి చేస్తూ,కన్నీళ్లను మింగుతున్న తరుణంలో పీడిత ప్రజలకు అండగా ఆంధ్రమహాసభ రూపంలో ఆనాడు కమ్యూనిస్టు పార్టీ ప్రజలను సమాయత్త పరిచిందని,సొంతిల్లు.. సొంతూరు..అయినా అనుక్షణం భయం.. భయం. అయినవాళ్ల మధ్యనే ఉన్నా.. ఉలికిపాటు.. గుర్రపు డెక్కల చప్పుడు వింటే గుండె దడ. రజకార్ల పొలికేక విన్పిస్తే మృత్యువు ముంచుకొచ్చినట్లే అన్నట్టు జీవితమే రణరంగంలా మారిన తరుణంలో ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో అయ్యా నీ భాంచన్ దొర కాల్మొక్తా అన్న చేతులు బంధూకులు పట్టాయని,.పలుగు ,పార,కారం,రోకలి,వరిసెల,బరిసే అందిందల్లా ఆడ,మగ తేడా లేకుండా అందరికి ఆయుధాలుగా మారాయని, నైజాం రాజులను తరిమికొట టడానికి ప్రత్యేక ఉద్యమ బలగాలు తయారయ్యాయని అన్నారు. మహోన్నత చరిత్ర కలిగిన రైతాంగ సాయుధ పోరాటంలో తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామానిది ప్రత్యేక స్థానం అని ఆయన గుర్తు చేశారు.ఇక్కడ రాజుకున్న నిప్పు.. కుర్నవల్లి కేంద్రంగా చుట్టుపక్కల పది గ్రామాలకు పాకిందని,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పురుషులతో సమానంగా మహిళలు పాల్గొని తమ వారికి అండగా నిలిచి భూమి,భుక్తి,విముక్తి కోసం పోరాటాలు జరిపారని,పోరాటంలో అనేక కష్టాలను ఎదుర్కొని అజ్ఞాతంలో గడిపిన చరిత్ర కుర్నవల్లి వాసులదని ఆయన తెలియజేశారు.నిజాం నవాబు నిరం కుశత్వానికి వ్యతిరేకంగా రజకార్లతో పోరాడి అమరులైన వారిలో కుర్నవల్లి గ్రామానికి చెందిన కొలికొండ రాఘవయ్య,బోడేపూడి బసవయ్య,బోడెపూడి సూరయ్య,బోడె పూడి శేషయ్య,బోడేపూడి పురుషోత్తం, బోడెపూడి పుల్లయ్య,కట్టా వెంకటేశ్వర్లు,కట్టా గోపయ్య,బత్తుల సుబ్బయ్య,షేక్ ఉమ్మర్ సాహెబ్, ఈలప్రోలు గోపయ్యలు ముఖ్యులని, జీవితంమే రణరంగంగా మారిన తరుణంలో ఆంధ్ర మహాసభ పేరుతో కమ్యూనిస్ట్ పార్టీ ఇచ్చిన పిలుపుతో వీరంతా సంఘంగా ఏర్పడి ముందుకు సాగారని, ఉద్యమకారులను అణచివేయడానికి నాడు రజాకార్లు గ్రామంలో తాగునీటి సౌకర్యం కోసం బావిని తవ్వుకుని(నేడు మిలిటరీ బావి)నివాసం ఏర్పాటు చేసుకున్న ఆనవాళ్లు నేటికీ ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.దీంతో సంఘ సభ్యులంతా ఆంధ్రప్రాంతంలోని ఉమ్మడి దేవరపల్లిలో క్యాంప్ ను ఏర్పాటు చేసుకుని ఉద్యమాన్ని ఉద్ధృతం చేశారని,సంఘ సభ్యుల పై నిజాం తొత్తులు దాడులకు గూండాలను ప్రయోగించిన,అక్రమ కేసులు బనాయిం చిన,జైలుకు పంపిన సంఘ సభ్యులు మాత్రం వెనుకడుగు వేయకుండా ఉద్యమం నడిపారని అన్నారు.ఇక దెబ్బకు దెబ్బ తప్పదని నిర్ణయించి నిజాం రాజులకు ఎదురు తిరిగి నైజాం రాజులను తరిమికొట్టడానికి ప్రత్యేక ఉద్యమ బలగాలుగా నడుం బిగించి ముందుకు సాగారని,ఆ పోరాటంలో కొలికొండ రాఘవయ్య,కట్టా వెంకటేశ్వర్లు అరెస్ట్ అయి మద్రాసు రాష్ట్రంలోని కడలూరు జైలులో జరిగిన



ఎదురుకాల్పుల్లో కట్టా వెంకటేశ్వర్లు తల వెంట్రుకలను దూసుకుంటూ వెళ్ళిన తుపాకీ గుండు కొలుకొండ రాఘవయ్య గుండెలను తాకి వీరమరణం పొందాడని తెలియజేశారు.ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఉమర్ సాహెబ్ అజ్ఞాతంలోకి వెళ్ళిన సమయంలో వినగడపలో పట్టుకొని తిరువూరు జైలుకు పంపించి చిత్ర హింసలకు గురిచేయడంతో చావు అంచుల వరకు వెళ్లి తిరిగి వచ్చాడని,తెలంగాణాలోని దొరలు, భూస్వాములు,ప్రభుత్వ ఏజెంట్లు తప్ప,తెలంగాణా ప్రజలంతా ఒక్కటిగా కదిలి,ప్రాణాలకు తెగించి,లక్ష్యసాధనకు నడుంబిగించారన్నారు.ఊరూరా ఒక విప్లవ కేంద్రమై,ప్రతి వ్యక్తీ ఒక సైనికుడిలా ముందుకు కదలడంతో తెలంగాణ ఎరుపెక్కిందన్నారు.ఆ సమయంలో పది లక్షల ఎకరాలు పేదలకు పంచిన కమ్యూనిస్టు పార్టీ వెయ్యి గ్రామాలకు పైగా పట్టుసాధించిందని,భూస్వాములు,దొరలు గ్రామాలను వదిలి పట్టణాలకు పారిపోయారని,నాటి వీరోచిత పోరాటానికి తలొగ్గిన నిజాం నవాబు 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానాన్ని భారత్ యూనియన్లో విలీనం చేశాడని ఆయన వివరించారు. సుందరయ్య వర్ధంతి నీ పురస్కరించుకొని భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన అమరవీరులకు నివాళు లు అర్పిస్తూ సోమవారం గ్రామస్థులు ఎర్ర జెండాలు చేతబూని పుర వీధుల్లో ప్రదర్శన చేసి అమరవీరులకు తమ ఘనమైన నివాళులు అర్పించారు.ఇలా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కుర్నవల్లి గ్రామానికి చెరగని ముద్రని ముద్రించిన కుర్నవల్లి అమరవీరులకు రెడ్ సెల్యూట్ తెలియజేశారు.

# పారదర్శకంగా ప్రభుత్వ పధకాలు అందాలి - సీపీఐ

## -గ్రామాల్లో సీపీఐ శాఖ సభలు




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే20)పారదర్శకంగా అర్హులైనవారందరికి ప్రభుత్వ పధకాలు అందాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు డిమాండ్ చేశారు. సోమవారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి, భాగ్యనగర్తండాలలో సీపీఐ గ్రామసభలు నిర్వహించారు. ఈ సభలలో పాల్గన్న యర్రా బాబు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అరోపణలపై ప్రభుత్వ స్పందించాలని గ్రామసభలోనే ఎంపిక పక్రియ చేపట్టాలన్నారు. రైతు భరోసా పై ఎన్నో ఆశాలతో రైతులు ఎదురుచూస్తున్నారన్నారు. రుణమాఫీ కాక, రైతు భరోసా రాక రైతులు తీవ్ర నిరుత్సహంతో ఉన్నారన్నారు. మహిళ సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏపూరిల తాదేవి మాట్లాడుతూ అందాల పోటీల మీద పెట్టిన శ్రద్ధ, రాష్ట్రాభి వఅద్ధిపై పెడితే సంతోషించేవారమన్నారు.మహిళల హక్కులకు భంగం కలుగుతున్న పాలకులు అందాల పోటీలకు ప్రోత్సహిస్తున్నార న్నారు. భాగ్యనగర్తండా శాఖ కార్యదర్శిగా ఇస్లావత్ అమృ,సహాయ కార్యదర్శిగా రెడ్డిబోయిన రవిలను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకఅష్ణ,ఉంగరాల సుధాకర్, పుచ్చకాయల శ్రీనివాసరావు, గుగులోతు మాంగు,సయ్యద్ అమీర్, కోటమ్మ, లకావత్ కృష్ణ,ఇస్లావత్ బాలాజీ లకావత్ హరిదాస్,బోడ బద్రు, వాంకుడోత్ కౌలియా,గుగులోత్ రావు, మాలోత్ బాలాజీ పాల్గొన్నారు.

# ఎవడబ్బ జాగీరని ప్రశ్నించేది ఎర్రజెండానే

## -సంపదంతా కార్పొరేట్ చేతుల్లోకే
## -భూమి నుంచి దూరమవుతున్న రైతు
## -కూలిగా మారుతున్న కర్షకుడు
## -సుందరయ్య వర్ధంతి సభలో "జాన్ వెస్లీ"



**వైరా (తల్లాడ) సూర్య మేజర్ న్యూస్ :-**

భూమి మీద పుట్టిన ప్రతి ఒక్కరికి భూమి పైన హక్కు ఉండాలి కదా? విద్య,వైద్యం వ్యాపారంగా మార్చింది ఎవరు? సంపదంత కొంత మంది చెంతనే ఉండటానికి కారకులు ఎవరు? భూమిని రైతు నుంచి దూరం చేస్తున్నది ఎవరు?ఇలా ఎవడబ్బ జాగీర్ అని ప్రశ్నించేది ఎర్రజెండా మాత్రమేనని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సోమవారం తల్లాడ మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో జరిగిన 40 వర్ధంతి సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్ాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత అన్ని రకాల అసమానతలు నిర్మూలించడానికి మార్క్ స్ట్ భావాలకు ఆకర్షితుడై వ్యవస్థ మార్పు కోసం దక్షిణ భారతంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించిన నేత, భారత కమ్యూనిస్టు ఉద్యమ సారధి,తెలంగాణ సాయుధ పోరాటయోధుడు,కుల నిర్మూలన వ్యవస్థ,వ్యవసాయ కార్మిక సంఘ స్థాపకుడు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఎంత వరకు ఆదర్శమని ఆయన అన్నారు. కార్మికుడి కన్నీటిలో,పేదవాడి ఆకలి మంటలో తోడుగా,నీడగా ఉండేది ఎర్రజెండా మాత్రమే అని గుర్తు చేశారు. సుమారు 76 ఏళ్ల స్వతంత్ర భారతంలో విద్య,వైద్యం పేదవాడికి ఒకరకంగా, ధనవంతుడికి మరోరకంగా ఎందుకు అందుతుందని ఆయన ప్రశ్నించారు.విద్య,వైద్యం ఉచితంగా ప్రతి ఒక్కరికి సమానంగా అందించడమే సిపిఎం పార్టీ లక్ష్యం అని ఆయన అన్నారు. భూమి మీద పుట్టిన ప్రతి ఒక్కరికి భూమి మీద హక్కు ఉంటుందని కానీ నేడు పాలకుల నిర్ణయాల వల్ల భూమి అంతా కొంతమంది కార్పొరేట్ వ్యవస్థ చేతిలో కీలుబొమ్మగా మారుతుందని, దీంతో పంట పండించాల్సిన రైతు అదే భూమిలో కూలీగా మారుతున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పేదరికం ,అసమానతలు, అణిచివేతలు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని,ఎన్ని ఆటంకాలు అవాంతరాలు ఎదురైనా ఎర్రజెండాను వదలబోమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు తాత భాస్కరరావు,కళ్యాణ వెంకటేశ్వరరావు, చలమాల విఠల్, మాచర్ల భారతి,సత్యనారాయణరెడ్డి,కట్టా దర్గయ్య, అయినాల రామలింగేశ్వరరావు,పామర్తి సత్యం అభిమానులు కార్యకర్తలు ఉన్నారు.

# పందులపై విచక్షణారహితంగా దాడి.. కట్ చేస్తే.. షాక్ ఇచ్చిన పోలీసులు!



**హైదరాబాద్- సూర్య మేజర్ న్యూస్ :-**

మూగ జీవాలైన పందులపై దాడి చేసినందుకు ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసిన ఘటన హైదరాబాద్లోని బేగంపేటలో చోటుచేసుకుంది. చికోటి గార్డెన్ సమీపంలో ఓ ఐదుగురు వ్యక్తులు పందులపై విచక్షణారహితంగా దాడి చేయడాన్ని గమనించిన ఓ స్థానిక మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో వారిపై జంతు హింస చట్టం కింద కేసు నమోదు చేశారు పోలీసులు. వీళ్లకు ఏం ఏమైందిరాబాబు పందులపై విచక్షణారహితంగా దాడి చేశారు. అందులో ఒక పంది కడుపుతో ఉందని కూడా జాలి పడకుండా పైశాచికంగా వ్యవహరించారు. మే 15న బేగంపేటలో ఈ ఘటన జరిగింది. ఈ ఘటనపై జంతు ప్రేమికులు నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు.. పందుల గుంపుపై దాడి చేసి హింసించిన వ్యక్తులపై కేసు నమోదు చేశారు. బేగంపేట పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. చికోటి గార్డెన్ నివాసితులలో ఒకరైన మహిళ మొదట ఒక గార్డు పందులపై రాళ్ళు విసురుతూ వాటిని ఆ ప్రాంతం నుండి తరిమికొట్టడాన్ని చూసింది. ఆమె వారించడంతో అతను పక్కకు వెళ్లిపోయాడు. అదే రోజు సాయంత్రం.. ఆమె ఇంట్లో ఉండగా.. పందుల అరుపులు వినిపించాయి. ఆమె బయటకు వచ్చేసరికి.. ఐదుగురు వ్యక్తులు పందులను వలలో పట్టుకుని వాటిపై దాడి చేయడం చూసింది. అంతేకాదు వాటి కాళ్లను కట్టేసి పారిపోకుండా విచక్షణారహితంగా కొట్టారు. దీంతో పందులు నోరు, ఇతర అవయవాల నుంచి రక్తం స్రావం జరిగింది. అంతేకాదు కడుపుతో ఉన్న పందిని అని కూడా చూడకుండా దాని గొంతుపై మోకాలిని నొక్కిపట్టి దాడి చేసినట్లు మహిళ వెల్లడించిందని పోలీసులు తెలిపారు. ఆమె అడ్డుకోవడానికి ప్రయత్నించగా, ఆ వ్యక్తులు బైక్లపై అక్కడి నుండి పారిపోయారు. ఆ మహిళ నుండి వచ్చిన సమాచారం మేరకు, పోలీసులు అక్కడికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. జంతువులపై క్రూరత్వం నివారణ చట్టం కింద కేసు నమోదు చేశారు. గాయపడ్డ పందులను జంతువుల సంరక్షణను చూసే ఓ %చీ+టా%కి అప్పగించినట్లు తెలిసింది. సీసీటీ ఫుటేజ్ ఆధారంగా దాడికి పాల్పడ్డ వ్యక్తులను గుర్తించే పనిలో ఉన్నామని బేగంపేట పోలీసులు తెలిపారు.

# కార్మికులను బిక్షగాళ్లను చేస్తున్న బీజేపీ

## -కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలి
## -సిఐటియు, ఏఐటియుసి




**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)-**

కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు కార్మిక చట్టాలు అమలు చేయాలని లేబర్ కోడ్లను రద్దు చేయాలని సిఐటియు, ఏఐటియుసి ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి మల్కారం రోడ్డు వరకు ప్రదర్శన నిర్వహించారు .ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో జరిగిన సభలో సూరమ్మ రాధ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, ఏఐటియుసి జిల్లా నాయకులు సుంకిపాక ధర్మ, ఏఐకేఎస్ జిల్లా నాయకులు దొడ్డ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కార్మికులకు మార్కెట్లో పెరుగుతున్న ధరలకు తగ్గట్టుగా కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని, చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఒకవైపు పోరాటాలు నిర్వహిస్తుంటే మరొకవైపున కేంద్ర ప్రభుత్వం పోరాడి సాధించుకున్న 29 కార్మికచట్టలను నాలుగు కోడ్లు గా మార్చి కార్మికులను బిక్షగాళ్లను చేసే కుట్రలకు బీజేపీ ప్రభుత్వం పాల్పడుతున్నదని విమర్శించారు. అనేక త్యాగాల ఫలితమే కార్మిక చట్టాలని ఆ చట్టాలను సవరించి పెట్టుబడుదారులకు కార్మికులను బలి పెట్టే కార్మిక కోడ్లను తీసుకువస్తుంటే కార్మిక వర్గం చేతులు ముడుచుకొని కూర్చోదని కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను పాలకులు మార్చుకునేంతవరకు అలుపెరిగిన పోరాటాలు నిర్వహిస్తారని అంతిమంగా కార్మిక వర్గానిదే విజయమని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాలను భ్రష్టు పట్టించి పారిశ్రామికవేత్తలకు కట్టపెట్టే ప్రయత్నాలు చేశారని దాని ఫలితంగానే అన్ని వ్యవస్థలు సంక్షోభంలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఆబోతు చెన్నకేశవులు, శ్రీలత, పద్మ, శ్రీదేవి, కుమారి, జయ, మురహరి, రఘు, ఏఐటియుసి నాయకులు బసవయ్య, అన్నవరం రాంబాబు, నక్క నాగమణి, జాన్సి, ఈశ్వరి, నాగమణి, నల్ల లక్ష్మి, పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్.పి.టి.సి పైడి వెంకటేశ్వరరావు



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)-**

మండలపరిధిలోని గొర్రెగుట్ట గ్రామం లో వాడే వెంకటేష్, లక్ష్మి దంపతుల కుమారుడు "వాడే వీరస్వామి,విజయ "లకు ఇటీవలే వివాహం జరిగింది. మంగళవారం వారి స్వగృహం గొర్రెగుట్టలో నూతన వధూవరులను దమ్మపేట మండల ప్రముఖ సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరావు ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మిడియం సత్యనారాయణ ,వగ్గేల చంద్రశేఖర్ పాల్గొన్నారు.